జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



# నాడు వేటు నేడు లేటు





- డీజీపీ, సీఎస్‌పై చర్యల్లో ఎందుకీ తేడా?
- నాడు వైసీపీ ఫిర్యాదుపై ఒక్కరోజులోనే ఈసీ చర్యలు
- మరుసటిరోజునే ఏడీజీ ఏబీవీ పై వేటు
- మూడు రోజుల్లో సీఎస్ పునేఠా బదిలీ
- ఇప్పుడు ఫిర్యాదు చేసి నెల అవుతున్నా చర్యలకు దిక్కులేదు
- ఇప్పటిదాకా సీఎస్, డీజీపీపై వేటు వేయని పరిస్థితి
- ఇక వారిద్దరిపై వేటు లేనట్లేనా?
- బీజేపీ డబుల్‌గేమ్ ఆడుతోందా?
- టీటీడీ జేఈఓ ధర్మారెడ్డికి వద్దంటున్నా డెప్యుటేషన్ పొడిగింపు
- పురందేశ్వరి లేఖలకూ దిక్కులేని పరిస్థితి
- సొంత పార్టీ అధ్యక్షురాలికే అవ మానం
- జగన్ చెప్పారని రఘురామకృష్ణంరాజుకు టికెట్ ఇవ్వని వైనం
- బలపడుతున్న బీజేపీ-వైసీపీ బంధం

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీ రాజకీయాలలో బీజేపీ డబుల్ గేమ్ ఆడుతోందా? అటు టీడీపీ-ఇటు వైసీపీతో ప్రణయం సాగిస్తోందా? పెళ్లి ఒకరితో, కాపురం మరొకరితో చేస్తోందా? అందుకే కూటమి ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకూ సీఎస్-డీజీపీలను బదిలీ చేయలేదా? ఇక వారిద్దరి బదిలీ అటకెక్కనట్లేనా? గత ఎన్నికల ముందు వైసీపీ ఫిర్యాదు ఇచ్చిన మరుసటిరోజే ఏడీజీ ఏబీ వెంకటేశ్వరరావును ఎలా బదిలీ చేశారు? ఆ తర్వాత మూడురోజుల వ్యవధిలో సీఎస్ పునేఠాపై ఎందుకు వేటు వేశారు? మరి ఇప్పుడు ఫిర్యాదులిచ్చి నెలరోజులవుతున్నా, అదే డీజీపీ-సీఎస్‌పై ఎందుకు బదిలీ చేయటం లేదు? అంటే బీజేపీ-వైసీపీ బంధం



బలపడుతోందా? ఇద్దరి జుట్టూ తన చేతిలో ఉంచుకునే మాయోపాయం బీజేపీ అమలుచేస్తుందా?.. ఇప్పుడు మెడపై తల ఉన్న అందరికీ వస్తున్న అనుమానాలివి.

ఎన్డీయే కూటమిలో ప్రధాన భాగస్వామి బీజేపీ, తన అవసరాల కోసం టీడీపీని అందులో చేర్చుకుందా? లేక వైసీపీని గెలిపించేందుకు ఎన్డీయేలోకి టీడీపీ-జనసేనను ఆహ్వానించిందా, అన్న అనుమానాలు రోజురోజుకూ బలపడుతున్నాయి. కారణం.. సీఎం జగన్‌కు అనుకూలంగా పనిచేస్తున్న సీఎస్ జవహర్‌రెడి -ఇన్చార్జి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని బదిలీ చేయాలని.. కూటమి ఇచ్చిన ఫిర్యాదు బుట్టదాఖలవడం!

నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసి, మరికొద్దిరోజుల్లో పోలింగ్

మిగతా.. 2లో

## సకల వర్గాల సంక్షేమమే లక్ష్యంగా

# ప్రజాగళం మేనిఫెస్టో

- సంపద సృష్టితో సంక్షేమం, అభివృద్ధి చేస్తాం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్
- రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్...ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా
- రవాణా రంగలో ఉన్న డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం
- పంచాయతీల హక్కులు కాపాడతాం...నిధులు కేటాయిస్తాం.
- ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారు
- ఎన్నికల ఫలితాలకు ముందే జగన్ రాజీనామా చేశారు
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- 2024 కూటమి మేనిఫెస్టో విడుదల

అమరావతి :

సకల వర్గాల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టోను రూపొందించామని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంపద సృష్టించి సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ అభ్యర్థులకు ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ప్రజాగళం పేరుతో రూపొందించిన ఉమ్మడి మేనిఫెస్టోను ఉండవల్లిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ నేత సిద్ధార్థనాథ్ సింగ్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ బీజేపీ సూచనతో టీడీపీ, జనసేన కూర్చుని మేనిఫెస్టోను రూపొందించామన్నారు. తమ మేనిఫెస్టోకు కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీని మూడు పార్టీలు బాధ్యతగా తీసుకుంటాయన్నారు. మూడు పార్టీలు రాష్ట్రం కోసమే కలిశాయని...ప్రజలు గెలిచి రాష్ట్రం నిలదొక్కుకోవాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకుని, తెలుగు జాతికి పూర్వ వైభకం తీసుకురావాలన్న సంకల్పంతో ముందుకు వచ్చామన్నారు.

### యువతలో ఆత్మస్థైర్యాన్ని నింపుతాం

రాష్ట్రంలో ఐదేళ్లుగా యువత తీవ్ర నైరాశ్యంలో ఉంది. యువశక్తి అంతా నిర్వీర్యం అయింది. అందుకే అధికారంలోకి వచ్చాక ఏడాదికి 4 లక్షల చొప్పున 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు రూ.3 వేల భృతిగా ప్రతి నెలా అందిస్తాం. రాష్ట్ర భవిష్యత్తు అంతా మానవ వనరుల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంది. ఉచిత బస్సు ప్రయాణం వల్ల వ్యాపారం, ఉద్యోగాలకు మహిళలు వెళ్లడానికి సులభంగా ఉంటుంది. షణ్ముక వ్యూహం, సూపర్-6లో భాగంగా పలు సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందిస్తాం. రాష్ట్రంలో కులగణనే కాదు...స్కిల్ గణన చేస్తాం. ఎవరికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయో బయటకు తీస్తాం. ఏ



స్కిల్స్ ఇవ్వగలిగితే వారు స్థిరపడతారో చేస్తాం. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రూ.10 లక్షల దాకా సబ్సీడీలో రుణాలు ఇస్తాం. ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన 10 శాతం ఈబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తాం. ప్రజా రాజధాని అమరావతిని నిర్మించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. యువత కోసం మెగా డీఎస్సీ పైనే తొలిసంతకం పెడతాం. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ఎమ్ఎస్ఎమ్ఈలను ప్రోత్సహిస్తాం.

### బీసీలకు ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు ఖర్చు

బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించాం. 50 ఏళ్లు నిండిన వారికి నెలకు రూ.4 వేలు పెన్షన్ అందిస్తాం. రక్షణ చట్టం

మిగతా.. 2లో




## వివేకా హత్యరోజు భారతి సహాయకుడితో

# ఆ ఆరు నిమిషాలు అవినాష్ ఏం మాట్లాడారు?

- ఆ తరువాత సాక్షిలో గుండెపోటు అని ఎలా వచ్చింది
- తర్వాత రోజు నారాసుర రక్తచరిత్ర అని ప్రచురించారు
- సీబీఐకి అజేయకల్లం స్టేట్‌మెంట్..తర్వాత ఎందుకు ప్లేటు మార్చారు
- ఇప్పుడు నేను, మా వాళ్లు అంటున్నారు..ఎందుకు అరెస్టు చేయలేదు
- ప్రజెంటేషన్‌లో అవినాష్ వాట్సాప్ యాక్టివిటీ బయటపెట్టిన సునీత
- ప్రజలు న్యాయం కోసం ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి

పులివెందుల, మహానాడు:

పులివెందులలో వివేకా కుమార్తె సునీత మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.

వివేకానందరెడ్డి హత్యపై ప్రజెంటేషన్ ఇచ్చారు. వివేకా హత్య జరిగిన రోజున తెల్లవారు జామున అవినాష్ వాట్సాప్ యాక్టివిటీ బయటపెట్టారు. ఇదే అంశంపై అజేయ కల్లం సీబీఐకి స్టేట్ మెంట్ ఇచ్చారు. ఆ తరువాత తాను స్టేట్‌మెంట్ ఇవ్వలేదని చెప్పారు. 5 గంటలకు జగన్ ఇంట్లో మీటింగ్ జరుగుతోంది. అదే సమయంలో జగన్‌ను భారతి పిలిచారు. ఆ తర్వాత జగన్ బయటకు వచ్చి చిన్నాన్న చనిపోయారని చెప్పారు.

మిగతా.. 2లో



## జగన్ రెడ్డి ఫొటోను చూస్తే

# గొడ్డలి గుర్తొచ్చేలా చేస్తున్నారు...

- ప్రజలు చూసి భయపడాలనేది వైసీపీ లక్ష్యం
- రైతులకు అండగా నిలవలేని దద్దమ్మ నాయకుడు ఎలా అవుతాడు?
- అక్రమ కేసులు పెట్టిన వాళ్లకు రానున్న కాలంలో వడ్డీతో సహా చెల్లిస్తా..
- జగన్ ధన దాహానికి మహిళల మాంగల్యాలు మంటగలిసిపోతున్నాయి
- నాది అభివృద్ధితో కూడిన రాజకీయాలు...సైకోవి హత్యా రాజకీయాలు
- మన ఆస్తులపై సైకో బొమ్మలు వేసి మనల్ని భయపెట్టాలని చూస్తున్నారు
- జగన్ రెడ్డి ఫొటోను చూస్తే ప్రజలకు గొడ్డలి గుర్తుకొచ్చేలా చేస్తున్నారు
- మన మేనిఫెస్టో అదిరింది...సైకో మేనిఫెస్టో అడ్రస్ లేకుండా పోయింది
- మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టో ప్రకటించాం
- కొవ్వెక్కిన వైసీపీ నాయకుడు దళితులను చంపితే..వాళ్లను సైకో పక్కన పెట్టుకుని తిరుగుతున్నాడు..
- జిల్లాల వారీగా మాలలు, మాదిగలకు రిజర్వేషన్లు అమలు చేసే బాధ్యత తీసుకుంటాను
- దెందులూరుకు ఎర్రిపప్ప కొడుకు వచ్చాడు..ఎర్రిపప్పను చేసి ఇంటికి సాగనంపాలి
- చింతమనేని, మహేష్ యాదవ్‌ను గెలిపించుకునే బాధ్యత దెందులూరు ప్రజలదే
- వంగవీటి రాధాకృష్ణకు గుర్తింపునిచ్చే బాధ్యత నాదే...
- దెందులూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

దెందులూరు, మహానాడు:

ఈరోజు విడుదల చేసిన మన మేనిఫెస్టో అదిరిపోయింది.. సైకో మేనిఫెస్టో అడ్రస్ లేకుండా కిందికి దిగి పోయిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం దెందు లూరు ప్రజాగళం సభలో ఆయన ప్రసంగిం చారు. గంజాయి ఇచ్చి యువ తను నాశనం చేసేవాడు నాయ కుడెలా అవుతాడు? నాయ కుడు అంటే సింహాన్ని, పులిని అని చెప్పుకోవడం కాదు. సమర్థ వంతమైన పాలనతో యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి. గంజాయి ఇచ్చి యువత భవిష్యత్తును నాశనం చేయకూడదు. నాయ కుడు అంటే వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిం చాలి, అభివృద్ధి చేయాలి...

మిగతా.. 8లో

## చంద్రబాబు సీఎం అయితేనే

# రాష్ట్రానికి పరిశ్రమలు

- చంద్రబాబు బ్రాండ్ ఏపీకి మాత్రమే సొంతం
- ప్యూన్ నుంచి గ్రూప్ -1 వరకు సింగిల్ నోటిఫికేషన్‌తో ఉద్యోగాలు భర్తీ
- కక్షసాధింపులు ఉండవు..చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టను
- నెట్‌ఫ్లిక్స్ కొత్త సిరీస్‌లో బ్యాండేజి బబ్లూ జగన్ యాక్టర్
- ఒంగోలులో బెట్టింగ్ స్టార్...ఒక్క ఇళ్లయినా కట్టారా?
- ప్రకాశం జిల్లాను ఫార్మా హబ్‌గా చేస్తాం...ఏడాదిలో వెలిగొండ పూర్తిచేస్తాం
- ఒంగోలు యువగళం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



ఒంగోలు:

దేశంలో ఏపీకి మాత్రమే ఉన్న బ్రాండ్ పేరు చంద్రబాబు.. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది,

మిగతా.. 6లో

## గుజరాత్ పెత్తనమో..

# తెలంగాణ పౌరుషమో తేల్చుకుందాం

- అమిత్‌షాను కేసీఆర్ ఆవహించినట్లుంది
- అందుకే గాంధీభవన్‌కు ఢిల్లీ పోలీసులను పంపారు
- సరిహద్దుల్లో సైనికులను కూడా తెచ్చుకో...భయపడేది లేదు
- రిజర్వేషన్ల రద్దుపై మోదీ కుట్ర నిజం
- భూపాలపల్లి జనజాతర సభలో రేవంత్‌రెడ్డి

భూపాలపల్లి, మహానాడు:

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పరకాల-భూపాలపల్లి జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా జయశంకర్ గ్రామాన్ని రెవెన్యూ విలేజ్‌గా



మిగతా.. 8లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

2

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, మే 2024

### వివేకా హత్యరోజు భారతి సహాయకుడితో

## ఆ ఆరు నిమిషాలు అవినాష్ ఏం మాట్లాడారు?

(మొదటిపేజీ తరువాయి..)

ఎందుకు ఇంకా దర్యాప్తు పూర్తి చేయలేదో తెలియట్లేదని తెలిపారు. అవినాస్ రెడ్డికి అదే రోజు ఉదయం 6.26 గంటలకు ఫోన్ వచ్చింది. ఉదయం 6.27 గంటలకు అవినాష్ ఇంటి ప్రాంగణంలో ఉన్నారు. వివేకా ఇంటి బయట ఫోన్‌లో మాట్లాడారు. ఆయన ఇంటికి వచ్చినప్పుడు దాదాపు 10–15 మంది ఉన్నారు. తాను వచ్చేసరికి 50–100 మంది ఉన్నట్లు అవినాష్ పోలీసులకు చెప్పారు. ఉదయం 6.32 గంటలకు భారతి సహాయకుడు నవీన్‌తో అవినాష్ మాట్లాడారు. అవినాష్ రెడ్డి ఆరు నిమిషాలపాటు ఏం చెప్పారో తెలియట్లేదు. ఓఎస్‌డీ కృష్ణమోహన్, శివప్రకాష్‌రెడ్డితో కూడా అవినాష్ మాట్లాడారు.

#### సాక్షిలో గుండెపోటు అని ఎందుకు వచ్చింది...

ఉదయం 7 గంటల నుంచి 8 గంటల ప్రాంతంలో హత్య స్థలంలో క్లీన్ చేశారు. ఇంత సేపు ఫోన్‌లో మాట్లాడిన తర్వాత సాక్షిలో గుండెపోటు అని ఎలా వచ్చింది? ఫిర్యాదు ఇచ్చిన తర్వాత చేసిన ఫోన్ కాల్స్‌లో ఏం మాట్లాడారు. మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని ప్రచురించారు. ఇప్పుడేమో నేను, మా వాళ్లు హత్య చేశామని చెబుతున్నారు. ఘటన తర్వాత వారిని, మమ్మల్ని కానీ, ఎందుకు అరెస్టు చేయలేదు. మేము ఇద్దరం కాకుండా మరెవరో అయితే ఎందుకు అరెస్టు చేయలేదు. 2019 మార్చి 15న ఏడీజీపీ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. 2019 జూన్ 13న ఎస్పీ అభిషేక్ నేతృత్వంలో రెండో సిట్ ఏర్పాటు చేశారు. 2019 అక్టోబర్ 16న ఎస్పీ అన్బురాజన్ నేతృత్వంలో మూడో సిట్ ఏర్పాటు చేశారు. తొలి సిట్ వేళ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేశారు.. ఒకరిని అరెస్టు చేశారు. రెండో సిట్ సమయంలో చార్జ్‌షీట్ దాఖలు చేయలేదు. అనుమానాస్పద స్థితిలో శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి చనిపోయాడు. శనగ గుళికలు తీసుకుని చనిపోయినట్లు చెప్పారు. సీఎం, భాస్కర్‌రెడ్డి, శివప్రకాష్‌రెడ్డికి శ్రీనివాసరెడ్డి లేఖ రాశారు. తన చావుకు ఇన్‌స్పెక్టర్ శ్రీరామ్ కారణమని లేఖలో రాశాడు. శ్రీనివాసరెడ్డి రాసిన రెండు లేఖల్లో చేతిరాత వేర్వేరుగా ఉంది. వివేకా హత్య కేసును ఇన్‌స్పెక్టర్ శ్రీరామ్ దర్యాప్తు చేశారు. శ్రీనివాసరెడ్డి మృతి కేసు దర్యాప్తు మాత్రం పక్కన పడిరది. శ్రీనివాసరెడ్డి ఆత్మహత్య లేఖలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. మాజీ సీఎస్ అజేయ కల్లం సీబీఐకి స్టేట్‌మెంట్ ఇవ్వలేదని కేసు పెట్టారు. కేసుకు సంబంధించి కోర్టులో సీబీఐ ఆడియో రికార్డింగ్ సమర్పించింది. సీబీఐ దర్యాప్తు అక్కర్లేదని 2020 ఫిబ్రవరిలో జగన్ హైకోర్టులో మెమో దాఖలు చేశారు.

జగన్‌కు నైతిక బాధ్యత ఉందని కోర్టు చెప్పింది. చంపింది ఎవరో త్వరగా కనుక్కోవాల ని కోర్టు చెప్పింది. దర్యాప్తునకు ఢోకా లేదని కోర్టును నమ్మించే ప్రయత్నం చేశారు. 2021లో నవంబరులో శివశంకర్‌రెడ్డి అరెస్టు జరిగింది. టీడీపీ నేతలే హత్య చేసినట్లు ఆరోపణలు చేశా రు. వారు హత్య చేస్తే మీ ప్రభుత్వం హయాంలో ఎందుకు పట్టుకోలేదు. నేను సీబీఐని ఆశ్రయించక ముందు నేరస్థులను ఎందుకు పట్టుకోలేదు. ఇప్పుడేమో మేము నేరం చేశామని చెబుతున్నారు. ప్రజలు ఆలోచించి న్యాయం కోసం ఓటువేయాలని కోరారు.

## నాడు వేటు - నేడు లేటు

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం!! బీజేపీ తీసుకున్న కొన్ని ఎమ్మెల్యే–ఎంపీ స్థానాల్లో బలహీన అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం కూడా ఇలాంటి అనుమానాలకు ఆస్కారం ఇచ్చింది.గత ఎన్నికల ముందు బీజేపీతో విబేధించిన టీడీపీ సర్కారుపై.. ఎన్నికల సంఘం, పంచకల్యాణి గుర్రం కంటే వేగంగా చర్యలు తీసుకుంది. నాడు కొందరు ఎస్పీలతోపాటు.. సీఎస్ పునేఠా, ఇంటలిజన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావును తొలగించాలని, వారు అక్కడ కొనసాగితే ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగవని వైసీపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది.

విచిత్రంగా ఆ మరుసటిరోజునే నిఘా దళపతి ఏబీ వెంకటేశ్వరరావును ఎన్నికల సంఘం తప్పించింది. ఆయనను తప్పించిన మూడురోజుల వ్యవధిలో సీఎస్ పునేఠాను తప్పించి, ఆయన స్థానంలో ఎల్వీ సుబ్రమణ్యం నియామకం చేసింది. అప్పుడు సీఎస్ చాలా కఠినంగా వ్యవహరించింది. కారణం బీజేపై నాడు టీడీపీ యుద్ధం ప్రకటించడమేనన్నది బహిరంగ రహస్యం.

ఇప్పుడు టీడీపీ–జనసేన ఎన్డీయే కూటమిలో చేరాయి. పలువురు ఐఏఎస్–ఐపిఎస్, డీఎస్పీ, సీఐ స్థాయి అధికారు లపై చర్యలు తీసుకోవాలని ఎన్డీయే కూటమి భాగస్వాము లయిన, టీడీపీ–బీజేపీ–జనసేన ఎన్నికల సంఘానికి గత నెల రోజుల నుంచి ఫిర్యాదులిస్తూనే ఉన్నాయి. అయితే అందులో ఏడీజీ పీఎస్సార్ ఆంజనేయులు, విజయవాడ పోలీసు కమిషనర్ కాంతి రాణా తాతా, ఐజి రఘురామిరెడ్డి సహా కొందరు ఎస్పీ, జిల్లా కలెక్టర్లను బదిలీ చేసింది.

ఆ తర్వాత విచిత్రంగా బదిలీలు ఆగిపోయాయి. టీటీడీ జేఈఓ ధర్మారెడ్డిని తప్పించాలని స్వయంగా, కూటమిలో పెద్దపార్టీ అయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఫిర్యాదుచేశారు. ఆ పార్టీ అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి కూడా ఫిర్యాదుచేశారు. సహజంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతలే ఫిర్యాదుచేసినందున, ధర్మారెడ్డి డెప్యుటేషన్‌ను నిలిపివేసి, ఆయనను బదిలీ చేస్తారని మెడపై తల ఉన్న ఎవరైనా ఊహిస్తారు. కానీ.. ధర్మారెడ్డితో చాలా అవసరాలున్నందున, ఆయనను అక్కడే కొనసాగించాలంటూ జగన్ రాసిన లేఖను, కేంద్రంలోని బీజేపీ మన్నించింది. ఆ రకంగా సొంత పార్టీ అధ్యక్షురాలినే అవమానించినట్లయింది. ఈ చర్య బీజేపీ–వైసీపీ బంధానికి నిదర్శనంగా నిలిచిపోయిందన్న భావన బలపడేందుకు కారణమయింది.

సీఎస్–డీజీపీ బదిలీపై కూటమి, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఈసీ.. గత ఎన్నికల్లో మాత్రం సీఎస్–ఏడీజీపీని మాత్రం, ఫిర్యాదు చేసిన ఒకటి నుంచి–మూడు రోజుల వ్యవధిలో బదిలీ చేయటం, ఇప్పుడు రాజకీయ వర్గాల్లోనే కాదు. సాధారణ ప్రజల్లో సైతం చర్చనీయాంశ మయింది. నాడు–నేడూ ఫిర్యాదు చేసింది ప్రతిపక్షమే అయినప్పుడు చర్యల్లో మాత్రం తేడా ఎందుకు?

అప్పుడు కేంద్రంలో ఉన్నది బీజేపీ నే. ఇప్పుడు అధికారంలో ఉన్నది కూడా బీజేపీనే అయినప్పుడు.. చర్యల్లో ఆలస్యానికి కారణమేమిటి? అంటే టీడీపీ–జనసేనను బీజేపీ నమ్మటం లేదా? రేపు కేంద్రంలో లెక్కలు తేడా వచ్చి, ఎటొచ్చి ఎటుపోయినా వైసీపీ అవసరం ఉంటుందన్న ముందుచూపుతోనే, డీజీపీ–సీఎస్‌ను బదిలీ చేయడం లేదా? అన్న ప్రశ్నలు క్షేత్రస్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.

దీన్నిబట్టి ఏపీలో బీజేపీ తన రాజకీయ అవసరాల కోసం, డబుల్ గేమ్ ఆడుతోందన్న భావన ప్రజల్లో బలపడిపోయింది. తన సీట్లు–ఓట్లు పెంచుకునేందుకే టీడీపీ–జనసేనను పావులుగా వాడుకుందన్న భావన కనిపిస్తోంది. జగన్ ఒత్తిడితో రఘురామకృష్ణంరాజుకు ఎంపీ టికెట్ ఇవ్వని బీజేపీ నాయకత్వం.. ఇప్పుడు అదే జగన్ మోహమాటంతో, డీజీపీ–సీఎస్‌ను మార్చలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సొంత పార్టీ వ్యతిరేకించినా లెక్కచేయకుండా , ధర్మారెడ్డిని టీటీడీ జేఈఓగా ధర్మారెడ్డిని కొనసాగించిందంటే.. బీజేపీ–జగన్ బంధం, ఎంత బలంగా ఉందో అర్థమవుతోందన్న వ్యాఖ్యలు అన్ని వర్గాల నుంచి వినిపిస్తున్నాయి.

కాగా ప్రస్తుత పరిస్థితిలో ఇక ఇన్చార్జి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి–సీఎస్ జవహర్‌రెడ్డిని తప్పించడం కష్టమన్న అభిప్రాయం అధికార వర్గాల్లో స్థిరపడిపోయింది. "నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. గుర్తులు కూడా కేటాయించారు. జన సేన గుర్తు గ్లాసును ఇండిపెండెంట్లకు కేటాయించవద్దని కోరినా లెక్కచేయలేదు. అంటే దీన్నిబట్టి వైసీపీ విజయం కోసం బీజేపీ ఎంత పరితపిస్తుందో అర్థమవుతోంది" అని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఇదిలాఉండగా.. విశ్వసనీయ సమాచార ప్రకారం, పెన్షనర్లకు డబ్బులు బ్యాంకులో జమచేయాలని, మిగిలిన వారికి ఇళ్లకు వెళ్లి ఇవ్వాలన్న ఈసీ నిర్ణయం వెనుక కూడా.. కూటమి గొప్పతనం ఏమీ లేదని తెలుస్తోంది. ఒక మాజీ ఐఏఎస్ అధికారి సూచన మేరకే, ఈసీ ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఎన్డీయేలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న బీజేపీ.. ఎవరిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తుందన్న చర్చ, మాత్రం కింది స్థాయిలో జరుగుతోంది.

## సకల వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాగళం మేనిఫెస్టో

(మొదటిపేజీ తరువాయి..)

తీసుకొస్తాం. బీసీల సంక్షేమానికి రూ.1.5 లక్షల కోట్లను ఐదేళ్లలో ఖర్చు చేస్తాం. ఆచారంగా వస్తున్న వృత్తులకు సాకారం అందిస్తాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 34 శాతానికి పెంచుతాం. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో మాట్లాడతాం. నామినేటెడ్ పోస్టుల ద్వారా రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేస్తాం. దామాషా ప్రకారం ఆర్థిక పరిస్థితులను బట్టి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తాం. స్వయం ఉపాధికి బీసీలకు రూ.10 వేల కోట్లు ఐదేళ్లలో ఖర్చు చేస్తాం. ఆదరణ పథకానికి రూ.5 వేల కోట్లు ఖర్చు చేసి పనిముట్లు అందిస్తాం. యాదవులు ఎక్కువగా పాడిపరిశ్రమపై ఆధారపడతారు. పాడి పరిశ్రమలకు కూడా బీమా తీసుకొస్తాం... రుణాలు ఇస్తాం. కురబలు గొర్రెల పెంపకంలో ఎక్కువమంది ఉంటారు..వారికి కూడా ఆదు కుంటాం.మగ్గాలున్న చేనేతలకు 200 యూనిట్లు, మర మగ్గాలున్న వారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తాం. ప్రతి చేనేత కుటుంబానికి రూ.24 వేలు యేటా అందిస్తాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలు గౌరవ వేతనం అందిస్తాం. బార్బర్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తాం. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 20 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం.

#### వడ్డెరలకు క్వారీల్లో 15 శాతం రిజర్వేషన్లు

వడ్డెరలకు క్వారీల్లో 15 శాతం రిజర్వేషన్లు, రాయల్టీ, సీనరైజ్ లో మినహాయింపు ఇస్తాం. రజకులకు దోబీ ఘాట్ల నిర్మాణాలకు సాయం అందిస్తాం. విద్యుత్ కూడా 200 యూనిట్లు ఉచితంగా ఇస్తాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయంతో పాటు 217 జీవో రద్దు చేస్తాం. కొత్త బోట్ల కొనుగోలకు, బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం చేస్తాం. స్వర్ణకారుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. ఈ ప్రభుత్వంలో దారుణంగా హత్యలకు గురైన తోట చంద్రయ్య, అమర్నాథ్ గౌడ్, పూల సుబ్బారావు, జల్లయ్య యాదవ్ ను క్రూరంగా చంపారు...ఆ కేసులను మళ్లీ తెరిపించి వారి కుటుంబాలకు న్యాయం చేస్తాం.

#### డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల దాకా వడ్డీలేని రుణాలు

డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. జగన్ రూ.10 ఇచ్చి వంద లాగేశారు... వెయ్యి దోచేశారు...ఈ విధానినికి స్వస్తి చెప్తాం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ. సంపద సృష్టించి పేదలకు చేర్చాలన్నది మా సంకల్పం. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహంతో ఆదాయాన్ని పెంచేలా చేస్తాం. చేపలు ఇవ్వడమే కాదు...పట్టేలా చేస్తాం. పీ3 విధానంతో రోడ్లు, ఎయిర్ పోర్టు, పోర్టులు, పవర్ ప్రాజెక్టులు రావడంతో సంపద పెరిగింది. భవిష్యత్తులో పీ4తో ఆర్థికంగా బాగా ఉన్నవారు పేదవారిని పైకి తెచ్చే బాధ్యత తీసుకోవాలి. ఏ పని చేసినా పేద వారి కోసమే చేస్తాం. పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుంది. అంగన్వాడీ కార్యకర్త లను ఆదుకుంటాం. ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ వసతి ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తాం. మధ్యలో చదువు నిలిపేసిన వారికి కలలకు రెక్కలు కార్యక్రమం ద్వారా వడ్డీలేని రుణాలు ఇస్తాం. పండుగ కానుక, పెళ్లి కానుకలు, అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. ఈ ప్రభుత్వంలో ఉద్యోగులు నష్టపోయారు. వ్యవస్థలు ఛిన్నాభిన్నం అయ్యాయి. పాలకులు చేసే పాలసీలతో ఉద్యోగులే సంపద సృష్టించాలి.. ఉపాధ్యాయులు అత్యంత గౌరవింపబడేవారు... కానీ నేడు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మద్యం షాపుల వద్ద కాపలా పెట్టి అవమానించారు. ఈ ప్రభుత్వంలో పీఆర్సీ లేదు...పీఎఫ్ లేదు, సరెండర్ లీవ్స్ లేవు...రూ.20 వేల కోట్లు బకాయిలు పెట్టారు. ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాం. ఐఆర్ కూడా అందించి ప్రతినెలా జీతాలు సక్రమంగా అందిస్తాం. సీపీఎస్ పైనా సమీక్ష చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. తక్కువ జీతాలు పొందే ఉద్యోగులు, అంగన్ వాడీలు, పోలీసు వ్యవస్థలో చేసేవారికి సాయం అందిస్తాం.

#### కాపుల సంక్షేమానికి రూ.15 వేల కోట్లు ఖర్చు

కాపుల సంక్షేమానికి ఐదేళ్లలో రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తాం. కాపు యువత, మహిళల స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇస్తాం..కాపు భవనాలు నిర్మిస్తాం. ఆర్యవైశ్య సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తాం. దివ్యాంగులకు 6 వేలు పెన్షన్ ఇస్తాం. పూర్తి అంగవైకల్యం ఉన్నవారికి రూ.15 వేలు, కిడ్నీ, తలసేమియా వ్యాధితో దీర్ఘకాలికంగా బాధపడేవారికి రూ.10 వేలు పెన్షన్‌గా చెల్లిస్తాం. ఇంటి స్థలాలు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు కేటాయిస్తాం. ఇప్పటికే స్థలాలు మంజూరైన వారికి ఇళు కట్టిస్తాం..ఎవరికీ పట్టాలు రద్దు చేయబోం. టిడ్కో ఇళ్లు కూడా పూర్తి చేసి బాధితులకు అప్పగిస్తాం.

#### ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తాం. ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తాం. సబ్ ప్లాన్ నిధులు వారికే ఖర్చు చేస్తాం. ఏజెన్సీలో ఆదివాసీ ఉపాధ్యాయుల నియామలు చేస్తాం. జీవో నెం–3ను మళ్లీ



తీసుకొస్తాం. ఎస్సీలపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తాం. ముస్లింలకు 50 ఏళ్లకే పెన్షన్ తెస్తాం. ఈద్గా, కబరిస్తాన్‌లకు స్థలాలు కేటాయిస్తాం. విజయవాడలో హజ్ హౌస్ కేటాయిస్తాం. నూర్ బాషా కార్పొరేషన్ కు యేటా రూ.100 కోట్లు కేటాయిస్తాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల దాకా వడ్డీలేని రుణాలు అందిస్తాం. ఇమామ్ లకు రూ.10 వేలు, మౌజన్ లకు రూ.5 వేలు గౌరవ వేతనం అందిస్తాం. మసీదుల నిర్వహణకు ప్రతినెలా రూ.5 వేలు చెల్లిస్తాం. హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.1 లక్ష సాయం అందిస్తాం. క్రిస్టియన్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం.

#### వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్

వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ అందిస్తాం. సోలార్ పంపుసెట్స్ ఉచితంగా పెట్టించి మిగులు కరెంట్ గ్రిడ్‌కు ఇచ్చే ఏర్పాటు చేస్తాం. ప్రజలు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వం తరపున కొనుగోలు చేస్తాం. ఏ ఊరికి ఆ ఊరు కరెంట్ ఉత్పత్తిలో సబ్ స్టేషన్ వైజ్‌గా యూనిట్ ఏర్పాటు చేస్తాం. పంప్ డు ఎనర్జీ ద్వారా పవర్ జనరేట్ చేస్తాం. రైతులకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం. రైతులకు యేటా రూ.20 వేల ఆర్థికసాయంతో పాటు, యంత్రాలు సబ్సిడీలో అందిస్తాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తాం. ప్రతి పార్లమెంట్‌లో వెయ్యి ఎకరాల్లో జడ్బీఎన్ఎఫ్ మోడల్ ఏర్పాటు చేస్తాం. గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తాం. 90 శాతంతో డ్రిప్ అందిస్తాం. సెరీ కల్చర్‌ను ఆదుకుంటాం. ఆక్వాకు రూ.1.50లకే విద్యుత్ అందిస్తాం.

#### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తాం

జగన్ తెచ్చింది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కాదు...జగన్ ల్యాండ్ గ్యాబ్లింగ్ యాక్టు. జగన్ కోసమే తెచ్చుకున్నాడు. ప్రజల ఆస్తులపై కత్తిపెట్టాడు.అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తాం. క్వారీలు, మైనింగ్, భూములు, పోర్టులు అన్నీ రాయించుకున్నారు. పోర్టులు, సెజ్‌లు, స్టూడియో భూములు చేతులు మారాయి. దుర్మార్గ కార్యక్రమాలకు ఒడిగట్టారు. కాకినాడ సెజ్ భూములు ఎందుకు చేతుల మారాయి. సిలికా శాండ్‌ను దోచేశారు. ఫైన్లు వేసి గ్రాన్కెట్ క్వారీలను అక్రమంగా మూయించారు. ఇసుక తవ్వకాలు ఇష్టానుసారంగం చేశారు. దీంతో సుప్రీంకోర్టు ఇసుక తవ్వకాలు నిలిపేయాలని చెప్పింది. ఎన్జీటీ ఇచ్చిన ఆదేశాలు కూడా పట్టించుకోలేదు. భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి పులివెందులలో జగన్ సతీమణిని అడిగారు..మీ భర్త ఫోటో మా పాసు పుస్తకాలపై ఏంటని? రాజముద్ర వేసే దగ్గర నీ ఫొటో ఎందుకు జగన్? ఆస్తి నీ తాత ఇచ్చాడా...నువ్విచ్చావా...నీ భారతి సిమెంట్ నుంచి కట్ట సిమెంట్ ఇచ్చావా.? ప్రైవేట్ ఆస్తులపైనా పెత్తనం చేస్తున్నారు. ఆరుద్ర అనే మహిళ వారణాసి వెళ్లి తలదాచుకున్నారు. తిండి కోసం వేరే రాష్ట్రానికి వెళ్లే పరిస్థితి ఉందన్నారు.

#### పోలవరం పూర్తి చేస్తాం... సాగునీటి ప్రాజెక్టులు గాడిన పెడతాం

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులన్నీ విధ్వంసం చేశారు. అన్నీ సమస్యల్లో ఉన్నాయి. తాగడానికి గుక్కెడు నీళ్లు లేవు. నీటి నిర్వహణ అధ్వాన్నంగా ఉంది. రిజర్వాయర్లు కొట్టుకు పోయాయి. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే ఏం చేస్తారో ఇప్ప టికీ చెప్పలేదు. బాధితులకు ఇళ్లు కట్టించలేదు. పులిచింతల గేట్లు కొట్టుకుపోయాయి. అధికారంలోకి వచ్చాక పోలవరం పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం పూర్తి చేస్తాం. డ్రైవర్లను ఓనర్లు చేసే లక్ష్యంతో వాహనాల కొనుగోళ్లకు రూ.4 లక్షల వరకూ పొందే రుణాలకు 5 శాతం వరకే వడ్డీ భారం ఉండే విధంగా చేస్తాం. మిగిలిన వడ్డీ భారాన్ని సబ్సిడీ రూపంలో అందిస్తాం. డ్రైవర్లకు సాధికార సంస్థ పెట్టి ప్రమాద బీమా, విద్యా రుణాలు అందిస్తాం. బ్యాడ్జీ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్ కు , హెవీ లైసెన్స్ ఉన్న ప్రతి లారీ డ్రైవర్ కు రూ.15 వేలు యేటా అందిస్తాం. 21జీవో రద్దు చేసి ఫైన్ల భారం తగ్గిస్తాం. భారంగా మారిన గ్రీన్ ట్యాక్స్ రద్దుచేస్తాం. అసంఘటిత కార్మికులకు బీమా తెస్తాం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తాం. ముఠా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాం. సహజ మరణానికి రూ.5 లక్షలు... ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు భీమా అందిస్తాం.

#### దేశంలోనే మొదటిసారిగా ఆరోగ్య బీమా

దేశంలోనే మొదటి సారిగా ఆరోగ్య బీమా తీసుకొస్తున్నాం. ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అందిస్తాం. ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ కార్డులు అందిస్తాం. ప్రతి మండల కేంద్రంలో జనరిక్ మందుల కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. విద్యుత్ ఛార్జీలు నియంత్రించి చెత్తపన్ను రద్దు చేస్తాం. ఇంటి పన్నుల విధింపులో హేతబద్ధ కొనసాగిస్తాం. పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తాం. మద్యం ధరల నియంత్రించి, విషపూరిత బ్రాండ్లన్నీ రద్దు చేస్తాం. నకిలీ మద్యం సరఫరాపై విచారణ చేసి శిక్షిస్తాం. రేషన్ పంపిణీ సమీక్షిస్తాం. ఎయిడెడ్, పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ పునరుద్ధరిస్తాం. కాలేజీలకే నేరుగా ఫీజులు చెల్లించి సర్టిఫికేట్ల విషయంలో విద్యార్థులకు చిక్కులు లేకుండా చేస్తాం. ఉచిత ఇసుక విధానంలో సమగ్రపాలసీ విధానాన్ని తీసుకొస్తాం. కేజీ టు పీజీ సిలబస్ రివ్యూ చేస్తాం. రాష్ట్రంలో స్కూళ్లు మూతపడటానికి కారణమైన 117 జీవో రద్దు చేస్తాం. అంబేద్కర్ విదేశీ విద్య మళ్లీ ప్రవేశపెడతాం. వంద రోజుల్లోనే గంజాయి నిర్మూలిస్తాం. ఊరూరా మంచినీళ్లు లేవు..గంజాయి దొరుకుతుంది.

#### ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు

ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. ప్రతి గ్రామం నుంచి మండలానికి...మండలాల నుండి జిల్లాలకు రోడ్డు సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. ప్రజారాజధాని అమరావతిని నిర్మిస్తాం. ఉద్యోగ కల్పన ఉండేలా రాజధాని నిర్మాణం ఉంటుంది. పర్యాటకానికి రాష్ట్రంలో అవకాశం ఉంది. అన్నింటికంటే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇస్తాం. షుగర్ ఫ్యాక్టరీలకు ప్రత్యామ్నాయంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వస్తున్నాయి.. .వాటితో ఉద్యోగాల కల్పన జరుగుతంది. దేవాలయాలు, బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. హిందూ దేవాలయాలు, సత్రాల భూముల పరిరక్షణకు బోర్డు ఏర్పాటు చేస్తాం. వార్షిక ఆదాయం రూ.50 వేలు ఉన్న ఆలయాల్లో పని చేసే అర్చకులకు రూ.15 వేలు కనీస వేతనం పెంచుతున్నాం. రూ.50 వేలకు తక్కువ ఉంటే రూ.10 వేలు అందిస్తాం. ఈ ప్రభుత్వంలో ప్రార్థనాలయాల్లో కూడా రాజకీయ జోక్యం పెరిగింది. రామతీర్థంలో రాముడి తల నరికారు. నిందితులను ఇప్పటికీ కనిపెట్టలేదు. నాపై పెట్టిన 23 కేసుల్లో రామతీర్థం కేసు కూడా ఉంది. బ్రాహ్మణులందరికీ ప్రతి ట్రస్టులో మెంబర్లుగా పెడతాం. బ్రాహ్మణ కార్పొరేషన్ బలోపేతం చేస్తాం. అపర కర్మలకు భవనాలు నిర్మిస్తాం. వేద విద్యను అభ్యసించిన వారికి రూ.3 వేలు భృతి ప్రతి నెలా అందిస్తాం.

#### పంచాయతీలకు నిధులు...విధులు కల్పిస్తాం

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. బాపనపాడు పోర్టు, విశాఖపట్నం ఎయిర్ పోర్టు అభివృద్ధి చేస్తాం. సీమను హార్టికల్చర్ హబ్‌గా చేస్తాం. ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఉండే రహదారులను అభివృద్ధి చేస్తాం. పంచాయతీరాజ్‌కు అధికారాలు పోయాయి...నిధులు, విధులు లేవు. కేంద్రం ఇచ్చిన నిధులు కూడా లాక్కున్నారు. గ్రామంలో పూర్తి అధికారాలు సర్పంచులకు అందిస్తాం. మా ప్రభుత్వంలో జర్నలిస్టులకు 2500 మందికి అక్రిడిడేషన్లు ఉంటే ఇప్పుడు వెయ్యికి పడిపోయాయి. సాక్షి, టీవీ9, ఎన్టీవీ వాళ్లకు మాత్రమే అక్రిడేషన్లు ఉన్నాయి. మీడియాపైనా దాడులు చేసి బెదిరించారు. అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు ఇళ్లు కట్టిస్తాం. జూని యర్ న్యాయవాదులకు స్టైఫండ్‌గా రూ.10 వేలు అందిస్తాం. అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటాం. గాడితప్పిన శాంతిభద్రతలు కాపాడతాం.

#### జగన్ ప్రకటించింది మేనిఫెస్టో కాదు...రాజీనామా


టీడీపీ, జనసేన, బీజేపీ తరపున పోటీ చేసే అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరుతున్నా. జగన్ హామీలు ఇచ్చి నప్పుడు నెరవేర్చడానికి సాక్షి, భారతీ సిమెంట్ కంపెనీల నుంచి డబ్బులు తీసుకొచ్చారా? 2014లో అవకాశాలు ఉపయోగించుకుని వెల్త్ క్రియేట్ చేశాం. గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి కియా పరిశ్రమ తీసుకొచ్చాం. మొదటి కారు నేనే ప్రారంభించా. ఇప్పటికి 12 లక్షల కార్లు ఉత్పత్తి అయ్యాయి. 15 వేల కోట్లు పెట్టుబడితే 12 వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. పరోక్షంగా డ్రైవర్లు, హోటళ్లు, ఇతర రంగాల్లో ఉద్యోగాల్లో కలుపుకుంటే 30 వేల కుటుం బాలు బాగుపడ్డాయి. ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. ఐదేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ వచ్చిందా....మరి ఆదా యం ఎలా వస్తుంది.? ఏమీ చేయలేనని జగన్ ఇప్పుడు చేతులెత్తేశాడు. ఖర్చులు, ఆదాయం అప్పులు ఉంటాయి. ఇప్పుడు జగన్ కు అప్పులు ఇచ్చేవాళ్లు లేరు. ఆదాయం వచ్చేవాటిని రద్దు చేశారు. అమరావతిలో రూ.3 లక్షల కోట్ల ఆస్తి ఆవిరైపోయింది. అమరావతి నిర్మాణం జరిగుంటే ఆదాయం వచ్చేది. ఇప్పుడు రూ.13 లక్షల కోట్లు అప్పులు చేశారు. జగన్ చేసిన విధ్వంసంతో రాష్ట్రం నాశనమైంది. అభివృద్ధి చేసి ఆదాయాన్ని పెంచుతాం. వీళ్లకు డ్రైవింగ్ రాదు...అయినా బస్సెక్కించి డ్రైవర్ సీట్లో కూర్చోబెట్టారు. ఇప్పుడు రివర్స్ లో తీసుకెళ్తున్నారు. ప్రాజెక్టులపై రివర్స్ టెండరింగ్ బుద్ధి ఉన్నవాళ్లు చేస్తారా.? జగన్ కమిట్మెంట్ లేని విధానాలతో రాష్ట్రం నాశనమైంది. విభజన సమయంలో తెలంగాణ, ఏపీ మధ్య తలసరి ఆదాయ వ్యత్యాసం రూ.35 వేలు ఉంది. ఐదేళ్లు కష్టపడి రూ.27 వేలకు తగ్గించాను. తెలంగాణలో జనాభా తక్కువ ఆదాయం ఎక్కువ. ఇప్పుడు రూ.27 వేల నుండి తలసరి ఆదాయం రూ.40 వేలకు పెరిగింది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. మేము గతంలో సంపాదించి చెరువులో నీళ్లుపెట్టాం....కాల్వకు నీళ్లు తీసుకెళ్లాడు...చెరువులో నీళ్లు అయిపోయి చేతులు ఎత్తేశాడు. ఎన్నికల ఫలితాలకు ముందే జగన్ రాజీనామా చేశాడు. 2047 నాటికి దేశాన్ని మోదీ వికసిత భారత్ చేస్తే...మా ఆశయం కూడా వికసిత్ ఆంధ్రా కావాలి. జగన్‌కు మాత్రం నార్త్ కొరియాలా రాష్ట్రాన్ని చేయాలని ఉంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 01, మే 2024




## ముందుమాట

ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ కత్తి మొనపై వేలాడుతోంది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన తెలుగుజాతి నేడు ఆంధ్రప్రదేశ్ పరిస్థితిని చూసి తలదించుకుంటోంది. లూటీ కోసమే రూ.13 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారు. గత అయిదేళ్లుగా అన్ని రంగాల్లో రాష్ట్రం తిరోగామి దిశలో పయనిస్తున్నది. సమాజంలో ఎటుచూసినా అభద్రత, అశాంతి, హత్యలు, ఆత్మహత్యలు కానవస్తున్నాయి. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారు. రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేస్తూ నవమోసాలు చేస్తున్నారు. పట్టభద్రుల నిరుద్యోగంలో 24 శాతంతో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో, రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానంలో, 18 ఏళ్లలోపు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలలో 2వ స్థానంలో ఉంది. పోలవరం, నదుల అనుసంధానాన్ని గోదాట్లో ముంచేశాడు. సంపద సృష్టి, ఉపాధికల్పనా కేంద్రమైన ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు దారి మళ్లించాడు.

అన్న క్యాంటీన్లు, నిరుద్యోగభృతి, పండుగ కానుకలు లాంటి వందకు పైగా తెలుగుదేశం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశాడు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులు కబ్జా చేస్తున్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్ర చందనం, రేషన్ బియ్యం మాఫియాలతో రూ.8 లక్షల కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 10% కోతకోసి 16,800 రాజ్యాంగబద్ధ పదవులకు దూరం చేశారు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశారు. 30 వేల మంది ప్రాణాలు తీసి వారి భార్యల మాంగల్యాలు మంటగలిపారు. గృహనిర్మాణం పేరుతో పేదలను అప్పులపాలు చేశారు. ప్రశ్నించిన ప్రతిపక్షాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను 600 మందిని హత్య చేశారు. బాబాయి వివేకానందరెడ్డి హంతకులను కాపాడుతున్నారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు దారిమళ్ళించి గ్రామ, పట్టణాభివృద్ధిని దెబ్బతీశారు. ఈ విధ్వంస పరిస్థితులను చక్కదిద్ది రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఈ ఎన్నికలు రూపంలో ఒక్క అవకాశం మన ముందుకు వచ్చింది. సైకో పాలనను సాగనంపి స్వర్ణాంధ్రను నిర్మించుకోవడానికి ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఘన విజయం చేకూర్చాల్సిన అవసరం ప్రతి ఓటరుపై ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నాము.

అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం 'సూపర్ సిక్స్' పేరుతో ఆరు హామీలను మీముందు వుంచటం జరిగింది. జనసేన పార్టీ వారు ప్రతిపాదించిన 'షణ్ముఖ వ్యూహం' అంశాలను పొందుపరిచాం. వాటిని మీరందరూ ఆమోదించడం మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది. ఈ మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలన్నింటినీ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుంది. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి అవసరమైన నిధులను సాధించి రాష్ట్ర పునర్నిర్మాణానికి కృషి చేస్తాం.

### సూపర్ సిక్స్

- యువతకు 20 లక్షల ఉద్యోగాలు / నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000
- ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం
- ప్రతి మహిళకి నెలకు రూ.1500 (19 సం॥ నుంచి 59 సం ॥ వరకు)
- ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**సూపర్ సిక్స్ 2.0 / షణ్ముఖ వ్యూహం**

- **ఇంటింటికీ రక్షిత తాగునీరు :** ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్
- **పూర్ టు రిచ్ :** పేదలను సంపన్నులను చేసే దిశగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్, పార్టనర్‌షిప్ (పి4) పథకాలు
- రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టి తద్వారా ప్రజల నైపుణ్యత స్థాయిని పెంచుతాం
- **సౌభాగ్యపథం :** చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, అంకుర సంస్థలకు ప్రాజెక్టు వ్యయంలో గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు సబ్సిడీ
- రాష్ట్ర స్థూల ఉత్పత్తిని త్వరితగతిన పెంచడానికి పటిష్ఠమైన చర్యలు
- ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని కొనసాగిస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధి

### యువత సంక్షేమం

- మెగా డీయస్సీ, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్
- ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి, ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయ్‌మెంట్ జోన్‌ల ఏర్పాటు
- అత్యధిక ఉద్యోగ కల్పన చేసే ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌కు ప్రోత్సాహకాలు
- మూతపడిన ప్రతి నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని పునఃప్రారంభం-విస్తరణ
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగాలు కల్పిస్తాం
- **క్రీడలు :** ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధిపరిచి రాష్ట్ర యువతను అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాం. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు రాష్ట్రాన్ని వేదికగా మారుస్తాం
- **డిజిటల్ లైబ్రరీలు :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలకు ప్రిపేర్ కావడం కోసం డిజిటల్ లైబ్రరీల స్థాపన
- NDA ప్రభుత్వం తెచ్చిన 10 శాతం EWS రిజర్వేషన్లను అమలు చేస్తాం. ప్రతి 5 ఏళ్లకు ఒక సారి ఆర్థిక సర్వే చేసి రిజర్వేషన్లు అమలు చేస్తాం.

### బీసీ డిక్లరేషన్

- బీసీలకు 50 సంవత్సరాలకే నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తాం.
- బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం
- బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తాం.

### బీసీలకు రాజకీయ ప్రాధాన్యత

- స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34% రిజర్వేషన్
- చట్ట సభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం.
- తక్కువ జనాభాతో, ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు నామినేషన్‌ల ద్వారా రాజకీయ భాగస్వామ్యం

### బీసీల ఆర్థికాభివృద్ధి, ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరిస్తాం

- దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు
- స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు వ్యయం చేస్తాం.
- రూ.5000 కోట్లతో 'ఆదరణ' పథకం పునరుద్ధరిస్తాం.

### శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తాం

### యాదవ/కురుబ

అత్యాధునిక ప్రమాణాలతో గొర్రెల పెంపకం యూనిట్ల స్థాపనకు రాయితీలు. గొర్రెలు, మేకల పెంపకం యూనిట్‌లకు బీమా సౌకర్యం

### చేనేత ఉత్పత్తులపై జీయస్‌టీ రీయంబర్స్ చేస్తాం

పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్లూమ్‌లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్

### నాయీ బ్రాహ్మణులు

దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25 వేలు గౌరవ వేతనం. షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్

### గీత కార్మికులు : మద్యం షాపుల్లో 10% కేటాయింపు

### వడ్డెర

క్వారీల్లో 15% రిజర్వేషన్... రాయల్టీ, సీనరీ ఛార్జీల్లో మినహాయింపు

### రజక : దోబీఘాట్ల నిర్మాణాలకు ప్రోత్సాహం, విద్యుత్ ఛార్జీల రాయితీ

### మత్స్యకారులు

సముద్రంలో వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20,000 ఆర్థిక సాయం. జీవో 217 రద్దు చేస్తాం. బోట్ల మరమ్మత్తులు, ఆధునిక కమ్యూనికేషన్‌కు ఆర్థిక సాయం

### స్వర్ణకారుల అభివృద్ధికి కొత్తగా కార్పొరేషన్ ఏర్పాటు

### తోట చంద్రయ్య, అమర్నాథ్‌గౌడ్, జల్లయ్య యాదవ్, పాల సుబ్బారావు లాంటి బీసీలను హత్య చేసిన వైకాపాగూండాలకు శిక్ష పడే విధంగా చర్యలు

### మహిళా సంక్షేమం

- స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.3 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెంపు
- ప్రత్యేక పథకం ద్వారా పి4 మోడల్‌లో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి చర్యలు
- అంగన్‌వాడీ కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ చెల్లిస్తాం. ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపు దిశగా చర్యలు
- ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ వసతి కల్పన
- విద్యార్థినులకు 'కలలకు రెక్కలు' పథకం ద్వారా రుణాలు
- పండుగ కానుకలు, పెళ్లి కానుకలు పునరుద్ధరిస్తాం

### ఉద్యోగస్తులు, పెన్షనర్స్

- గత అయిదేళ్ల పాలనలో ప్రధాన వ్యవస్థలన్నీ విధ్వంసమయ్యాయి. ముఖ్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు, అవమానాలకు గురయ్యారు. వారి గౌరవాన్ని పునఃప్రతిష్ఠింప చేసి పూర్తి అనుకూల వాతావరణంలో వారు పనిచేసేలా తగు చర్యలు చేపడతాం.
- సీపీయస్/జీపీయస్ విధానాన్ని పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తాం
- ఉద్యోగులకు మెరుగైన పీఆర్‌సి అమలు చేస్తాం. అలవెన్స్ పేమెంట్స్ పైన కూడా పునఃపరిశీలన చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐఆర్ ప్రకటిస్తాం
- రాష్ట్రంలోని ఉద్యోగులకు, పెన్షనర్స్‌కు ప్రతి నెలా 1వ తారీఖున జీతాలు, పెన్షన్‌లు చెల్లిస్తాం. వీరికి రావాల్సిన బకాయిలు కూడా చెల్లించే ఏర్పాటు చేయబడుతుంది. పెన్షనర్స్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు.
- తక్కువ జీతాలు పొందే అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, కన్సాలిడేటెడ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింపు
- వాలంటీర్ల గౌరవ వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు

### పాడి రైతులు

- పశువుల కొనుగోళ్లు, దాణా, మందుల కొనుగోళ్లపై సబ్సిడీలు - ఇన్సూరెన్స్ సౌకర్యం - గోకులాల ఏర్పాటు - మేత కోసం బంజరు భూముల కేటాయింపు
- గోపాలమిత్రల పునర్నియామకం దిశగా చర్యలు

### కాపు సంక్షేమం

- ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు అదనంగా కాపుల సంక్షేమం కోసం కనీసంగా రానున్న అయిదేళ్లలో రూ.15 వేల కోట్లు నిధులు కేటాయించి కాపుల సాధికారిత, అభివృద్ధి కోసం చర్యలు చేపడతాం.
- కాపు యువత, మహిళల నైపుణ్యాభివృద్ధికి, స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇస్తాం.
- కాపు భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తాం.

### ఆర్యవైశ్య సంక్షేమం

- ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు తగు మేరకు నిధులు కేటాయింపు
- చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాల సౌలభ్యం
- స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపార నిర్వహణకు పటిష్ఠ చర్యలు
- కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారిక కార్యక్రమంగా చేపడతాం

### క్షత్రియ సంక్షేమం

- భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టుగా నామకరణం
- ప్రజా రాజధాని అమరావతిలో అల్లూరి సీతారామరాజు స్మృతివనం నిర్మాణానికి 5 ఎకరాల స్థలం కేటాయింపు

### అగ్రవర్ణ పేదల సంక్షేమం

కమ్మ, రెడ్డి, వెలమ మరియు ఇతర అగ్రకుల కార్పొరేషన్‌లకు తగు విధంగా నిధులు కేటాయించి వారి సాధికారిత, అభివృద్ధికి చర్యలు చేపడతాం.

### ఎక్స్‌సర్వీస్‌మెన్ సంక్షేమానికి ప్రత్యేక చొరవ

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎక్స్‌సర్వీస్‌మెన్ సంక్షేమానికి కృషిచేస్తాం. వారి సమస్యలను పరిష్కరిస్తాం.

### సామాజిక భద్రత పింఛన్లు పెంపు

- రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంపు - ఏప్రిల్ 2024 నుంచి అమలు
- దివ్యాంగుల పింఛన్ రూ.6,000 పెంచుతాం.
- పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు పింఛన్
- కిడ్నీ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు పింఛన్

### పేదలందరికీ నాణ్యమైన ఇళ్ళు

- గృహ నిర్మాణానికి పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం మంజూరు చేస్తాం
- ఇప్పటివరకు మంజూరై పట్టాలు పొందిన వారికి ప్రభుత్వం నుంచి
- పక్కా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం

### ఎస్సీ, ఎస్టీ సంక్షేమం

- జిల్లావారీగా వర్గీకరణ అమలుచేస్తాం
- ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పింఛన్ మంజూరు
- సబ్‌ప్లాన్ నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేస్తాం.
- ఏజెన్సీలో ఆదివాసీ ఉపాధ్యాయుల నియామకం. జీవో 3 పునరుద్ధరణ
- ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల పునరుద్ధరణ
- డా॥ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, మంత్రూబాయ్, డా॥ అచ్చెన్న తదితరుల హత్యలకు కారకులను కోర్టుల్లో శిక్షపడే విధంగా చర్యలు
- ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తాం

### ముస్లిం మైనారిటీల సంక్షేమం

- ముస్లిం మైనారిటీలకు 50 యేళ్ళకే పెన్షన్
- మైనారిటీలకు ముఖ్య పట్టణాల్లో ఈద్గాలకు, ఖబరిస్తాన్‌లకు స్థలాలు కేటాయింపు; విజయవాడ సమీపంలో హజ్‌హౌస్ నిర్మాణం
- నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా రూ.100 కోట్లు కేటాయింపు - మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు
- ఇమామ్, మౌజన్‌లకు ప్రతినెలా రూ.10 వేలు మరియు రూ.5 వేలు గౌరవ వేతనం;
- అర్హత ఉన్న ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమించుట
- మసీదుల నిర్వహణకు ప్రతి నెలా రూ.5 వేలు ఆర్థిక సాయం - హజ్ యాత్రకు వెళ్లే ఒక్కో ముస్లింకు రూ.1 లక్ష సాయం.

### క్రిష్టియన్‌ల సంక్షేమం

- క్రిష్టియన్ మిషనరీస్ ప్రాపర్టీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు
- చర్చిల నిర్మాణం, పునరుద్ధరణకు ఆర్థిక సాయం
- స్మశాన వాటికలకు స్థల కేటాయింపు
- జెరూసలెం యాత్రికులకు సాయం

### వ్యవసాయం

- 9 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా
- రాయితీతో సోలార్ పంప్‌సెట్లు - మిగిలిన విద్యుత్ ప్రభుత్వం కొనుగోలు
- సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు
- ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు
- కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేసి అన్ని సంక్షేమ పథకాలు అందించుట - పంటల బీమా వర్తింపు
- రైతు కూలీలకు కార్పొరేషన్ స్థాపించి రాయితీలు / సంక్షేమ పథకాల అమలు
- ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో 1000 ఎకరాలలో సేంద్రియ వ్యవసాయం (ZBNF) చేపట్టి వారికి ఆర్థిక, సాగు, మార్కెటింగ్ అంశాల్లో తోడ్పాటు
- ప్రభుత్వ రంగంలో గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్ల ఆధునీకరణ, నూతన యూనిట్ల ఏర్పాటు
- దళారుల దోపిడీని అరికట్టడానికి ఏపీయంసీ యాక్ట్ పటిష్ఠంగా అమలు
- డ్రిప్ ఇరిగేషన్‌కు 90% సబ్సిడీ
- రాష్ట్రంలో సెరికల్చర్‌ను ప్రోత్సహించి రైతులను ఆదుకుంటాం. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, మే 2024

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

## సాగునీటి రంగం

- పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి
- గాలేరు-నగరి, హంద్రీ-నీవా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, తోటపల్లి రిజర్వాయర్, వంశధార-నాగావళి నదుల అనుసంధానం వంటి ప్రాజెక్టుల శీఘ్రతర నిర్మాణానికి చర్యలు
- రాష్ట్రంలోని నదుల అనుసంధానం-ప్రతి ఎకరాకు నీరు
- రాయలసీమ, ఉత్తరాంధ్ర పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

## కార్మికులు

- రవాణా రంగం : డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్, విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాల అమలు - డ్రైవర్లను ఓనర్లు చేసే లక్ష్యంతో వాహన కొనుగోళ్లకు రూ.4 లక్షల వరకు పొందే రుణాలపై 5% పైబడిన వడ్డీ సబ్సిడీ
- బ్యాడ్జ్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కు, ట్యాక్సీ డ్రైవర్లకు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్‌కు ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం
- జీవో 21 రద్దు చేసి ఫైన్‌ల భారం తగ్గింపు
- వాహనాలపై పెంచిన గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు
- అసంఘటిత రంగ కార్మికులు: చంద్రన్న బీమా పునరుద్ధరణ అసంఘటిత కార్మికులందరికీ వర్తింపు
- భవన నిర్మాణ బోర్డు పునరుద్ధరణ
- ముఠా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు

## చంద్రన్న బీమా పథకం

- సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు బీమా సౌకర్యం

## వైద్యం, ఆరోగ్యం

- దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షలు ఆరోగ్య బీమా
- ప్రతి పౌరునికి డిజిటల్ హెల్త్ కార్డులు
- అన్ని మండల కేంద్రాలలో జన ఔషధి కేంద్రాల ఏర్పాటు
- బీపీ, షుగర్ వంటి నాన్ కమ్యూనికబుల్ వ్యాధులకు ఉచితంగా జనరిక్ మందులు పంపిణీ

## విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తాం

- ఇంటి పైకప్పుపై కేంద్ర ప్రభుత్వ సోలార్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి పథకం అనుసంధానం ద్వారా విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తాం - అదనపు విద్యుత్‌ను ప్రజల నుంచి కొనుగోలు

## చెత్త పన్ను రద్దు ఇంటి పన్నుల సమీక్ష

## పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తాం

## మద్యం ధరల నియంత్రణ, విషపూరిత మద్యం బ్రాండ్లు రద్దు

## అన్న క్యాంటీన్ల ఏర్పాటు / డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పేదల ఆకలి తీరుస్తాం

## రేషన్ పంపిణీ విధానాన్ని సమీక్షించి పౌరసరఫరాల వ్యవస్థను పటిష్టం చేస్తాం

## ఫీజు రీయింబర్స్‌మెంట్

- ఎయిడెడ్ కాలేజీలు, ప్రయివేట్ పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరిస్తాం
- కాలేజీలకే రుసుము చెల్లించి సర్టిఫికేట్లు విద్యార్థులకు చిక్కులు లేకుండా చేస్తాం

## ఉచిత ఇసుక విధానం అమలు చేస్తాం

- సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా సమగ్రమైన ఇసుక విధానం.

## విద్య

- కేజీ టు పీజీ సిలబస్‌ని రివ్యూ చేస్తాం
- రాష్ట్రంలో అనేక స్కూళ్లు మూతపడటానికి కారణమైన జీవో 117 రద్దు, మూతపడిన పాఠశాలల పునఃప్రారంభం
- డా॥ అంబేద్కర్ విదేశీ విద్య పథకం పునరుద్ధరణ

## గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాల నిర్మూలనకు 100 రోజుల్లో కఠిన చర్యలు చేపడతాం. అవసరమైతే మరింత కఠిన చట్టాలు తీసుకొస్తాం.

## ఆక్వా

అవసరమున్న జిల్లాల్లో 5 వేల టన్నుల నిల్వ సామర్థ్యం కలిగిన కోల్డ్ స్టోరేజీలు. అన్ని జోన్లలో ఉన్న వారికి విద్యుత్ యూనిట్‌కు రూ.1.50కే సరఫరా చేస్తాం. ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు తగ్గిస్తాం - ఏరియేటర్లు సబ్సిడీపై అందిస్తాం.

## సమగ్రాభివృద్ధి

- ఉజ్వల భవిష్యత్ పట్ల ఆశావహులు ముఖ్యంగా పేదల ఆశలు నెరవేరడానికి తగు అవకాశాలు కల్పించే శీఘ్రతర సమగ్ర ఆర్థిక అభివృద్ధికి పటిష్టమైన విధానాలను అమలుచేస్తాం. తద్వారా సంపద సృష్టితో సంక్షేమ పథకాల విస్తృత అమలును పటిష్టం చేస్తాం.
- విజన్ 2047 ప్రణాళిక ద్వారా వికసిత భారత్ నిర్మాణానికి చేపడుతున్న పలు చర్యలను పూర్తి స్థాయిలో రాష్ట్రంలో కూడా అమలు చేసే విధంగా చర్యలు చేపడతాం

## మౌలిక వసతుల కల్పన

- గ్రామాల నుంచి మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు రోడ్ల నిర్మాణం
- సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేస్తాం
- పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే ప్రాజెక్టులు త్వరితగతిన నిర్మిస్తాం
- వర్క్ ఫ్రం హోమ్ కొరకు ప్రతి మండల, జిల్లా కేంద్రాలలో వర్క్ స్టేషన్‌ల ఏర్పాటు
- ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు సరఫరా

## ప్రజా రాజధానిగా అమరావతి పునర్నిర్మాణం

- నవ్యాంధ్ర ప్రగతికి దోహదం చేసే రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి పటిష్టమైన చర్యలు చేపట్టి ఆర్థిక ప్రగతికి చేయూత కల్పిస్తాం

## పారిశ్రామికీకరణ, పెట్టుబడులు

- గత అయిదేళ్లుగా విధ్వంసానికి గురైన బ్రాండ్ ఏపీని పునఃప్రతిష్టించి, భారీ స్థాయిలో దేశ విదేశీ పెట్టుబడులను ఆకర్షించి పరిశ్రమల ఏర్పాటు ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతోపాటు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు పెద్ద ఎత్తున ఊతమిస్తాం. కొత్త ఇండస్ట్రియల్ పాలసీ కింద పూర్తి స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ వంటి ఆధునిక, సాంకేతిక విజ్ఞానం వినియోగం ద్వారా తగు ప్రోత్సాహం

## పర్యాటకం

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వైల్డ్ లైఫ్, అడ్వెంచర్, హెరిటేజ్, ఈకో, టెంపుల్ మొదలగు టూరిజం సర్క్యూట్‌ల ఏర్పాటు. ఉపాధి కల్పనకు ప్రోత్సాహం

## ఫుడ్ ప్రాసెసింగ్

వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమల స్థాపనకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలిచ్చి రైతుల ఆదాయం పెంచడంతోపాటు స్వయం ఉపాధి, ఉపాధి కల్పనకు ప్రోత్సాహం.

## దేవాలయాలు.. బ్రాహ్మణుల సంక్షేమం

- హిందూ దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంట్ బోర్డు ఏర్పాటు
- ప్రైవేటు దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు మినిమమ్ వేతనం ఉండేలా చేస్తాం
- వార్షిక ఆదాయం రూ.50 వేలకు పైన ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలకు పెంపు - వార్షిక ఆదాయం రూ.50 వేలకు తక్కువ ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు ధూప, దీప, నైవేద్యం కింద ఇచ్చే మొత్తాన్ని నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు
- వైదిక, ఆగమశాస్త్ర సంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి
- తిరుపతి / ఒంటిమిట్ట వంటి పుణ్య క్షేత్రాల పవిత్రతకి మూలధారాలైన వేయి కాళ్ల మండపం వంటి చారిత్రక కట్టడాల పునరుద్ధరణ
- దేవాలయాలకు పూర్తి రక్షణ- గత ప్రభుత్వ హయాంలో దేవాలయాలపై జరిగిన దాడులకు బాధ్యులైన వారికి శిక్షపడే విధంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేసి శిక్ష పడేలా చేస్తాం
- పురోహితులను, వంట బ్రాహ్మణులను కులవృత్తిగా గుర్తిస్తాం
- బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని బలోపేతం చేస్తాం
- తిరుపతితో సహా అన్ని దేవాలయాల్లో పూజారితోపాటు ఒక బ్రాహ్మణుడిని ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా అపాయింట్ చేస్తాం
- బ్రాహ్మణులు అపరకర్మ చేసుకోవడానికి ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం కట్టించి ఇస్తాం
- వేద విద్యను అభ్యసించిన నిరుద్యోగులకు 'యువగళం' కింద రూ.3 వేల నిరుద్యోగభృతి

కూటమి నేతలకు వచ్చిన సూచనలు, వినతులు, యువగళంలో వచ్చిన రిప్రజంటేషన్స్, జనవాణి రూపంలో జనసేనకు వచ్చిన వినతులు మరియు ఆన్‌లైన్‌లో వచ్చిన సూచనలు అన్నీ క్రోడీకరించి ఈ ప్రజా మేనిఫెస్టో తయారుచేయడం జరిగింది. రాష్ట్ర ప్రజల నేటి అవసరాలను తీరుస్తూ రేపటి ఆకాంక్షలను సాకారం చేసే ఈ మేనిఫెస్టోను కూటమి ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తుంది.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి

- విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తాం
- వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌తో ప్రధాన ప్రాంతాలను అనుసంధానం చేసి పారిశ్రామికీకరణకు బాటలు
- విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తాం. అవసరం అయిన, అనువైన భూమిని వెంటనే కేటాయించి జోన్ ను సాకారం చేస్తాం.
- విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షిస్తాం
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, నాగావళి-వంశధార నదుల అనుసంధానం, తోటపల్లి రిజర్వాయర్ ఆధునీకరణ వంటి ప్రాజెక్టుల సత్వర నిర్మాణం
- జీడిమామిడి, కొబ్బరి ధరల స్థిరీకరణ కోసం చర్యలు
- కోటిపల్లి నర్సాపురం రైల్వే లైన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

## రాయలసీమ అభివృద్ధి

- తాగునీరు, సాగునీరు, విద్య, వైద్య సదుపాయాల ఏర్పాటుకు ప్రాధాన్యత
- హార్టీకల్చర్ హబ్‌గా, విత్తన రాజధానిగా రాయలసీమ
- కర్నూలులో తక్షణ హైకోర్టు బెంచ్ ఏర్పాటు
- కియా, ఇసుజు లాంటి పరిశ్రమలు మరిన్ని తీసుకొచ్చి రాయలసీమను ఆటోమొబైల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌ను రాయలసీమలోని కీలక పట్టణాలకు అనుసంధానం చేస్తూ ఇండస్ట్రియల్ క్లస్టర్‌గా తీర్చిదిద్దుతాం
- యువగళం యాత్రలో ప్రకటించిన 'మిషన్ రాయలసీమ' అమలుకు చర్యలు

## పంచాయతీరాజ్ డిక్లరేషన్

- ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులను నేరుగా పంచాయతీలకు అందిస్తాం
- పంచాయతీరాజ్ వ్యవస్థకు పూర్వవైభవం కల్పిస్తాం - స్థానిక పాలనకు ఊతమిస్తాం
- పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా అభివృద్ధికి ఒక విజన్ ఏర్పాటు చేస్తాం
- పంచాయతీరాజ్ ప్రాజెక్టు ప్రతిపాదనల కోసం బడ్జెట్‌లో 5% కేటాయిస్తాం. ఐదేళ్లలో 10% వరకు పెంచుతాం.
- సర్పంచ్‌ల నుండి జెడ్పీ ఛైర్మన్‌ల వరకు ప్రస్తుత గౌరవ వేతనాన్ని పెంచుతాం.

## జర్నలిస్టులు

- అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఉచిత నివాస స్థలం

## న్యాయవాదులు

న్యాయస్థానాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉచిత న్యాయ సేవల అందుబాటుకు లీగల్ కియోస్క్‌ల స్థాపన, జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వ స్టయిఫండ్ నెలకు రూ.10 వేలు, జూనియర్ న్యాయవాదుల శిక్షణకు ప్రత్యేక ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు

## అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి బాధితులకు అందేలా చర్యలు తీసుకుంటాం

## గుడ్ గవర్నెన్స్

- గత అయిదేళ్లుగా వివిధ వ్యవస్థలు విధ్వంసమైన నేపథ్యంలో వ్యవస్థలను పటిష్టపరిచి సుపరిపాలన అందిస్తాం.
- 5 ఏళ్లలో క్షీణించిన శాంతి భద్రతలను పునరుద్ధరిస్తాం. లా అండ్ ఆర్డర్ కాపాడేందుకు అత్యంత ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాం.

# టీడీపీ కూటమి మేనిఫెస్టోలో ప్రధాన హామీలు



**గుంటూరు, మహానాడు:**
టీడీపీ మేనిఫెస్టోను మంగళవారం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ప్రకటించారు. వాటి లో ప్రధానమైనవి. మెగా డీఎస్సీపై తొలి సంతకం, వృద్ధాప్య పెన్షన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000, కిడ్నీ, తలసేమియా బాధితులకు రూ.10 వేలు పెన్షన్, 100 శాతం అంగవైకల్యం ఉన్న వారికి రూ.15 వేలు పెన్షన్, 18%-% 59 ఏళ్ల మధ్య ప్రతి మహిళకు రూ.1500, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు/ రూ.3000 నిరుద్యోగ భృతి, తల్లికి వందనం కింద ఏడాదికి ఒక్కో బిడ్డకు రూ.15 వేలు, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం, వాలంటీర్లకు గౌరవ వేతనం నెలకు రూ.10 వేలు, ఉచిత ఇసుక విధానం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, భూ హక్కు చట్టం రద్దు, ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్, బీసీ రక్షణ చట్టం, పూర్ టూ రిచ్ పథకం, చేనేతకు 200 యూనిట్లు, మరమగ్గాలుంటే 500 యూనిట్ల ఉచిత విద్యుత్, కరెంటు చార్జీల నియంత్రణ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్, పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలం, పేదలకు నాణ్యమైన ఇంటి నిర్మాణం, పెళ్లి కానుక కింద రూ.లక్ష సాయం, విదేశీ విద్య పథకం పునరుద్ధరణ, పండుగ కానుకల పునరుద్ధరణ, న్యాయవాదులకు రూ.10 వేలు స్టైఫండ్, అక్రిడేషన్ జర్నలిస్టులకు ఉచిత నివాస స్థలం, మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు సాయం.

# ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ సమావేశం

- పాల్గొన్న జి.వి.ఆంజనేయులు, మక్కెన

**వినుకొండ, మహానాడు:**
వినుకొండ పట్టణంలో మంగళవారం నిర్వహించిన నియోజవర్గ ఫొటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ ఆత్మీయ సమావేశానికి టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు, ఆయన సతీమణి గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ లెనిన్, కూటమి నాయకులు, ఫొటోగ్రాఫర్స్,



# జనరంజకంగా టీడీపీ మేనిఫెస్టో

- రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా రూపకల్పన
- అన్ని వర్గాల ప్రజల నుంచి ప్రశంసలు

**దర్శి, మహానాడు:**
తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి మంగళవారం విడుదల చేసిన మేనిఫెస్టో జనరం జకంగా ఉంది. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా కూటమి మేనిఫెస్టో ఉందని పలువురు ప్రశంసిస్తున్నారు. తెలుగుదేశం గతంలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు జనసేన మేనిఫెస్టోలో వెల్లడిరచిన షణ్ముఖ వ్యూహం అనే పథకాలను ఉమ్మడిగా అమలు చేసే లక్ష్యంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ జాతీయ నేత, ఏపీ ఇన్‌చార్జ్ రామ్‌నాథ్‌సింగ్ ఉమ్మడిగా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా మేనిఫెస్టోను విడుదల చేశారు. వచ్చే ఐదేళ్లు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజల కష్టాలు తీర్చే విధంగా ఈ మేనిఫెస్టోను రూపొందించడం జరిగింది. ఈ మేనిఫెస్టోకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది.

### కూటమిది జనరంజక మేనిఫెస్టో

### దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

జగన్ మేనిఫెస్టో అబద్ధాల మేనిఫెస్టో. పాత చింతకాయ పచ్చడిలా ఉంది. అందులో పస లేదు అని సొంత పార్టీ వారే విమర్శించారు. జగన్ మేనిఫెస్టో నవ్వుల పాలయింది. అటువంటి మేనిఫెస్టో విడుదల చేసి తన ఓటమిని తానే అంగీకరించారు. అందుకే జన రంజకమైన టీడీపీ కూటమి మేనిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది.



### మేనిఫెస్టోలో ప్రధాన హామీలు

1. మెగా డీఎస్సీపై తొలి సంతకం
2. వృద్ధాప్య పెన్షన్ రూ.4000
3. దివ్యాంగుల పెన్షన్ రూ.6000
4. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500
5. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచితం
6. యువతకు 20 లక్షల ఉద్యోగాలు
7. రూ.3000 నిరుద్యోగ భృతి
8. తల్లి వందనం ఏడాదికి ఒక్కో బిడ్డకి రూ.15000
9. మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ
10. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి
11. వలంటీర్లకు గౌరవ వేతనం నెలకు రూ.10,000
12. ఉచిత ఇసుక
13. అన్నా క్యాంటీన్లు
14. భూ హక్కు చట్టం రద్దు
15. ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్
16. బీసీ రక్షణ చట్టం
17. పూర్ టూ రిచ్ పథకం
18. చేనేతకు 200 యూనిట్లు, మరమగ్గాలుంటే 500 యూనిట్ల విద్యుత్ ఫ్రీ
19. కరెంటు చార్జీలు పెంచం
20. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్
21. పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం
22. పేదలకు నాణ్యమైన ఇంటి నిర్మాణం
23. పెళ్లి కానుక రూ.1,00,000/-
24. విదేశీ విద్య పథకం
25. పండుగ కానుకలు

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, మే 2024





# జగన్ చాప్టర్ క్లోజ్...వైసీపీ ఖేల్ ఖతమ్

- ఎన్నికల్లో కూటమి విజయం తథ్యం
- విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనాచౌదరి

విజయవాడ, మహానాడు:

ఏపీలో జగన్ చాప్టర్ క్లోజ్...వైసీపీ ఖేల్ ఖతమ్ అని విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి వ్యాఖ్యా నించారు. భవానీపురం పార్టీ కార్యాలయంలో సుజనా సమక్షంలో పెద్దఎత్తున ముస్లింలు బీజేపీలో చేరారు. 54, 56 డివిజన్ల నుంచి గుడిశె బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడు తూ కులమతాలకు అతీతంగా అందరూ ఎన్డీఏ కూటమిలో చేరుతున్నారని, వైసీపీ క్లోజ్ అయిందని పేర్కొన్నారు. ఏ పార్టీలో లేనివారు కూడా బీజేపీలో



చేరడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, మైనారి టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ సీనియర్ నాయకుడు పైలా సోమినాయుడు, జనసేన అధికార ప్రతినిధి కన్నా రజని తదితరులు పాల్గొన్నారు.

### ప్రచారంలో సుజనా జోరు

పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రజలతో మమేకమవు తున్నారు. ఓ వైపు ఇంటింటి ప్రచారం చేస్తూనే ఇంకోవైపు కాలనీలు.. అపార్ట్‌మెంట్ వాసులతో సమా వేశమవుతున్నారు. పశ్చిమకు తానెంత అవసరమో, తనను ఎందుకు గెలిపించాలో వివరిస్తు న్నారు. తనకు ఓటు వేయాలని కోరుతున్నారు. మంగళవారం కుమ్మరిపాలెం కౌస్తుభ నివాస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరీష్ బం డారి, వైస్ ప్రెసిడెంట్ అప్పన సాయిబాబు, సెక్రటరీ కిరీటి జైన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.



సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేశంలో, ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు ఏర్పాటవుతాయని జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేగా తనను గెలిపించిన పక్షంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీ ప్రభుత్వ మద్దతుతో నియో జకవర్గం అభివృద్ధికి నిధులు సాధించుకోగలుతామని చెప్పారు. తనకు మద్దతు తెలిపిన కౌస్తుభ నివాస్ అపార్ట్ మెంట్ వాసులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పచ్చిపులుసు వెంకట శివప్రసాద్, బీజేపీ నాయకులు శ్రీరామ్, పీయూష్ దేశాయ్, మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ జైన్, రాజు, సోలంకి తదితరులు పాల్గొన్నారు.





# వృద్ధుల ఉసురు తగిలి పోతావ్ జగన్...

- మండుటెండలో వారి ప్రాణాలతో చెలగాటమా?
- పెన్షన్ల పంపిణీలో రాజకీయం సిగ్గుచేటు
- వారి ఆవేదన వింటుంటే బాధ అనిపించింది
- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు:

ముండ్లమూరు మండలం పోలవరం, వేంపాడు, రావిపాడు, మారెళ్ల గ్రామాలలో మంగళవా రం ఉదయం టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెతో పాటు నియోజకవర్గ మాజీ టీడీపీ ఇన్‌చార్జ్ పమిడి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో ఇబ్బందులు పెడుతున్న జగన్ ముసలోళ్ల ఉసురుతో కొట్టుకు పోతాడని, అధికార దాహంతో వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడని ధ్వజమెత్తారు. నిన్నటి వరకు సచివాలయాల ద్వారా ఇచ్చిన పెన్షన్లు నిలిపివేసి బ్యాంకుల్లో వేస్తున్నామని చెప్పి మండుతున్న ఎండల్లో ముసలి వాళ్లను తిప్పుతూ వారి ఉసురు కొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నా ప్రచారంలో ముసలి వాళ్ల ఆవేదన వింటుంటే వింటుంటే చాలా బాధ అనిపించింది. పింఛన్ల పంపిణీని కూడా రాజకీయాలకు వాడుకోవటం సిగ్గుచేటని విమర్శించా రు. పింఛన్ల కోసం వెళ్లి ఏ ఒక్క ప్రాణం పోయినా అందుకు జగన్ బాధ్యత వహించాలని కోరా రు. ఇప్పటికే ఈ రాష్ట్రంలో 30 మందికి పైగా వృద్ధులు ఎండల వేడికి పెన్షన్ల కోసం వెళ్లి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సచివా లయ సిబ్బంది వచ్చి రూ.4000 పింఛన్ ఇస్తారని తెలిపారు. మాట ఇస్తున్నాను..గొట్టిపాటి బిడ్డగా దర్శి అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాను...మీ అభివృద్ధి బాధ్యతను తీసుకుంటాను. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు.

ఈ ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీను, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## కేసీఆర్...దమ్ముంటే
# ఉస్మానియాకొచ్చి మాట్లాడు..

- పదేళ్లు ఏం పీకావని మాట్లాడుతున్నావు
- విద్యార్థి నాయకుడు లోకేష్ యాదవ్ ఫైర్

హైదరాబాద్, మహానాడు:

ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ముందు కేసీఆర్ ఓయూపై అసత్య ప్రచారాలకు వ్యతిరేకంగా విద్యార్థి నాయకుడు లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు మంగళవారం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ పదేళ్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి ఒక్కరోజు కూడా ఓయూ గురించి మాట్లాడని, ఎటువంటి అభివృద్ధి చేయని కేసీఆర్ ముసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారన్నారు. కష్టపడి చదువుకున్న విద్యార్థులను మోసం చేసి ఉద్యోగాల పరీక్ష పేపర్లు అమ్ము కున్న దుర్మార్గుడు కేసీఆర్ అని ధ్వజమెత్తారు. కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులను మోసం చేసింది కేసీఆర్ మాత్రమే నన్నారు. 7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రా న్ని దోచుకుని సర్వనాశనం చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి సర్వశక్తుల కృషి చేస్తున్నారని తెలిపారు. ఎంతో బిజీ షెడ్యూల్లో ఎన్నికల ప్రచారంలో



ఉన్నా కానీ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల పట్ల ప్రేమతో విద్యుత్ శాఖ, జలమం డలి, యూనివర్సిటీ అధికా రులతో మాట్లాడి విద్యార్థుల పక్షాన నిలబడ్డారని, హాస్టల్స్ బంద్ చేయమని, ఆహారం, నీటి, కరెంటు సమస్యలు రాకుండా ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు అండగా ఉంటామని చెప్పిన భట్టికి ఓయూ విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

# పసుపుమయమైన దుగ్గిరాల




- నారా బ్రాహ్మణికి పూలవర్షంతో పూర్వ స్వాగతం
- దుగ్గిరాల స్త్రీశక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో సమావేశం
- మహిళా కార్యకర్తలు టీడీపీలో ఎప్పటికీ మహారాణులేనని వెల్లడి

దుగ్గిరాల, మహానాడు

డ్వాక్రా పేరు చెబితే చంద్రబాబు ఎలా గుర్తుకు వస్తారో స్త్రీ శక్తి పేరు చెబితే నారా లోకోష్ అలా గుర్తుకు వస్తున్నారని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దుగ్గిరాలలో జంపాల కల్యాణ మండపం లో స్త్రీశక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో ఆమె సమావేశమయ్యారు. ఆమెకు డ్వాక్రా మహిళలు ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా పూల వర్షం కురిపించారు. మిమ్మల్ని చూస్తుంటే అన్న ఎన్టీఆర్ మళ్లీ వచ్చారా అన్నట్టు ఉందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ ఇంటిని సమర్ధవంతంగా నడిపే మహిళ రాజకీయాల్లోనూ మరింత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలిచ్చారు. ఆస్తిలో సమానహక్కు ఇచ్చారు. మహిళల పేరు మీద ఇళ్ల




పట్టాలకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ సంక్షేమానికి కొనసాగింపుగా మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు డ్వాక్రాకు శ్రీకారం చుట్టి వారి స్థితిగతులను మార్చేశారు. డబ్బు కోసం భర్త వైపు చూసే స్థాయి నుంచి అంతర్జాతీయ యువనికపై ప్రసంగాలు ఇచ్చే స్థాయిలో మహిళలను సగర్వంగా నిలబెట్టారు. కానీ దురదృష్టవశాత్తు ఐదేళ్లుగా మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధిక ధరలు, నాశిరకం మద్యం, డ్రగ్స్ వంటి వాటితో కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయన్నారు.

### ఇతర నియోజకవర్గాల్లోనూ స్త్రీ శక్తి పథకం

19 ఏళ్ల వయసుకే వివాహమైన నేను ఉన్నత చదువులు చదువుకునేందుకు నారా లోకేష్ ఇచ్చిన ప్రోత్సాహం మరువలేను. అదే ప్రోత్సాహాన్ని స్త్రీ శక్తి సహా 29 పథకాల ద్వారా మంగళగిరి ఆడబిడ్డలకు లోకేష్ అందిస్తున్నా రు. స్త్రీ శక్తి ద్వారా టైలరింగ్ నేర్చుకుని ఆర్థిక ఉపాధి పొందుతున్న



మహిళలను చూస్తుంటే నాకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ద్వారా ఉపాధి పొందామని తద్వారా కుటుంబానికి ఆర్థికంగా తమవంతు సాయం అందిస్తున్నామని సంతోషం









వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ విజయానికి తమ వంతు ప్రచారం చేయాలని విదేశాల నుంచి సొంతూళ్లకు వచ్చామని పలువురు ఎన్ ఆర్ఐలు చెప్పారు.





### పసుపు రైతులతో ముఖాముఖి

దుగ్గిరాలలో పసుపు మిల్లును నారా బ్రాహ్మణి పరిశీలించారు. పసుపు కొమ్ముల నుంచి పసుపును ఎలా తయారు చేస్తారో అక్కడి కార్మికులను అడిగి తెలుసుకున్నారు. లోకేష్‌ను ఓటేసి గెలిపిస్తే నియోజకవర్గంలో మరిన్ని పరిశ్రమలు తీసుకొస్తారని హామీ ఇచ్చారు. అనంతరం దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడులో దశాబ్దాల చరిత్ర కలిగిన చదలవాడ అన్నపూర్ణమ్మ జిలేబీ షాపును బ్రాహ్మణి సందర్శించారు. వారు తయారుచేసిన జిలేబీ, ఇడ్లీ రుచి చూశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, మే 2024





# చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రానికి పరిశ్రమలు

(మొదటిపేజీ తరువాయి..)

ఫైనాన్స్ డిస్ట్రిక్ట్, ఐఎస్‌బీ తెచ్చింది, అనంతపురంలో కియా, విజయవాడలో హెచ్‌సీఎల్ తెచ్చింది చంద్రబాబే. ఈసారి చంద్రబాబు సీఎం అయితే మొదటి వందరోజుల్లోనే ఏపీకి వచ్చేందుకు ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు క్యూలో ఉన్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల సమరభేరిలో భాగంగా ఒంగోలు ఎ1 ఫంక్షన్ హాలు ఎదుట ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన యువగళం సభలో యువనేత పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టు గోపి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వచ్చాక పక్క రాష్ట్రం నుంచి ఉద్యోగాల కోసం ఏపీకి వచ్చేలా అభివృద్ధి చేస్తాం. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. ఇప్పుడు కంపెనీలన్నీ ఏపీ వైపు ఆసక్తిగా చూస్తున్నాయి. రాష్ట్ర భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. 2014లో 16 వేల కోట్ల లోటుబడ్జెట్‌లో చంద్రబాబు పాలన ప్రారంభించారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని నిర్ణయిం చారు. శాసనసభలో అమరావతి బిల్లు తెచ్చారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన నిలిపారు. ఒక్క అవకాశం మాయలో పడి ముఖ్యంగా యువత తీవ్రంగా నష్టపోయారు. ఉద్యోగాల్లేవు, ఉన్న పరిశ్రమలను పక్కరాష్ట్రానికి తరిమేశారు. కొత్తవి తేలేదు. నాడు ప్రకాశం జిల్లాకు ఏపీపీ పేపర్ పరిశ్రమను తెచ్చాం. వైసీపీ వచ్చాక దానిని తరిమేశారు. లులూ, అమర రాజా, ఫ్యాక్స్ కాన్ వంటివి తరిమేశారు. అవన్నీ పక్క రాష్ట్రానికి వెళుతుంటే బాధ, ఆవేదన కలిగింది. యువగళం పాదయాత్రతో యువతతో చైతన్యం తెచ్చా. యువత జగన్ ను తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. పాదయాత్రలో తెలుసుకున్న సమస్యలను మేనిఫెస్టోలో పెట్టాం. మొదటి హామీ 20 లక్షల ఉద్యోగాల కల్పన. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి హామీ ఇవ్వలేదు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిపోయిన అమరావతి పనులు ప్రారంభిస్తాం. రాష్ట్రానికి చెందిన యువత ఇక్కడే పనిచేసేలా ఉద్యోగాలు కల్పిస్తాం. ఐటిని క్యాపిటల్‌గా విశాఖను అభివృద్ధి చేస్తాం. మాకు పరదాలు కట్టుకుని తిరగాలని లేదు. భయం మా బ్లడ్‌లో లేదు. మేం ఏనాడు తప్పు చేయలేదు. చెప్పింది చేసి చూపిస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై స్పష్టమైన హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దుచేస్తాం. అది చాలా ప్రమాదం. ఒరిజినల్ పత్రాలు జగన్ వద్ద పెట్టుకుంటారు. మనకు కాపీలు ఇస్తారు. రేపు పొరపా టున వస్తే మన భూములు కూడా తాకట్టు పెడతారు. వందరోజుల్లో గంజాయికి ఫుల్ స్టాప్ పెడతాం. స్మగ్లర్లు, మాఫియాలను తరిమికొడతాం. చంద్రబాబును చూస్తే రౌడీలు, స్మగ్లర్లకు టెర్రర్. అసాంఘిక శక్తులకు బాబు పాలనలో చోటు ఉండదు.

## ఒక్క అవకాశం మాయలో కోలుకోలేని నష్టం

తమిళనాడుతో పోరాడి కియా తెచ్చిన ఘనత చంద్ర బాబుది. గత ప్రభుత్వంలో 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 35 లక్షలమంది ఉపాధి కల్పించేందుకు ఒప్పందాలు చేసుకున్నాం. నాడు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా స్కిల్ అప్ గ్రేడేషన్ వల్ల 1.20 లక్షలమందికి ఉద్యోగాలు లభించాయి. చంద్రబాబు పాలనలో 40 వేల పరిశ్రమలు, 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయని వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకుంది. 2019లో ఒక్క అవకాశం మాయలో అందరూ పడ్డారు. ఆ మాయమాటలే రాష్ట్రాన్ని నాశనం చేశాయి. నాడు ఏపీ జాబ్ క్యాపిటల్‌గా ఉంటే ఈరోజు గంజాయి క్యాపిటల్‌గా మారింది. ఐదేళ్లుగా ఒక్క పరిశ్రమ, ఒక్క పెట్టుబడి రాలేదు. మెగా డీఎస్సీ ఇస్తామన్నారు, 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అన్నారు. ఆ హామీలన్నీ ఏమయ్యాయి? గ్రూప్-1, 2 నోటిఫికేషన్లు ఏమయ్యాయి? ఈరోజు చంద్రబాబు ఉమ్మడి మేనిఫెస్టో విడుదలచేశారు. మొదటి హామీ 2 0లక్షల ఉద్యోగాల కల్పన, ఉద్యోగాలు వచ్చే వరకు 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతామని చెప్పారు. ఫ్యూన్ నుంచి గ్రూప్-1,2 ఉద్యోగాలన్నింటికీ కలిపి సింగిల్ నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ పోస్టులన్నీ భర్తీచేస్తాం.

## నెట్‌ఫ్లిక్స్ కొత్త సిరీస్ బ్యాండేజి బబ్లూ జగన్

విద్యార్థులను ఇబ్బంది పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్. నెట్ ఫ్లిక్స్ కొత్త సిరీస్ వచ్చింది... దానిపేరు బ్యాండేజి బబ్లూ, అందులో యాక్టర్ జగన్, ప్రొడ్యూసర్ భారతీరెడ్డి, డైరక్షన్ ఐ ప్యాక్, దానికి ఇప్పటికే భాస్కర్ అవార్డు వచ్చింది, ఆస్కార్ కూడా రావడం ఖాయడం. మాటమాటకి బటన్ నొక్కినా అంటున్నాడు. ఆ బటన్‌కు కరెంటు కట్ అయింది. ఒక్క నెల ఓపిక పట్టండి... విద్యార్థులకు పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేస్తాం. వన్ టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా హాల్ టిక్కెట్లు, మార్కుల లిస్టులు ఇప్పిస్తాం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశాలు ప్రక్షాళన చేస్తాం. బలోపేతం చేస్తాం. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం అమలులోకి తెచ్చి విద్యార్థుల కష్టాలు తొలగిస్తాం.

## చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టను

ప్రజాస్వామ్యంలో చట్టాలను కాపాడాల్సిన బాధ్యత జ్యుడీషి యరి, మీడియా, అధికార యంత్రాంగంపై ఉంది. ఇప్పుడు గట్టిగా మాట్లాడితే కేసులు పెడుతున్నారు. నాపై 23 కేసులు పెట్టారు. ప్రజలు, యువత తరపున పోరాడినందుకు అడుగడు గునా కేసు పెట్టారు. శాసనసభలో మా తల్లిని అవమానించారు. తాజాగా డీప్ ఫేక్ వీడియోలు పెట్టారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాం. ఈసారి చదువుకున్న వారు బరిలో ఉన్నారు. వారిని శాసనసభకు పంపాల్సిన బాధ్యత యువతపై ఉంది. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు సీఎంగా ఉండగా శాసనసభలో ప్రజాసమస్యలపై చర్చలు జరిగాయి. 2019 ఎన్నికల్లో రౌడీలు, గూండాలు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు అసెంబ్లీకి వచ్చాయి. రాజధానిపై మాట్లాడితే శాసనమండలిలో నాపై దాడికి దిగారు. కొడాలి నాని కుర్చీ ఎక్కి నాటి మండలి చైర్మన్ షరీఫ్‌ను అవమానించారు. అటువంటి వారిని చట్టసభలకు రాకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలదే. గతంలో ప్రతి జీవో వెబ్ సైట్ ద్వారా పెట్టాం. ఇప్పుడు డ్యాష్ బోర్డు లేదు. అర్ధరాత్రి దొంగచాటుగా జీవోలు ఇస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక గతంలో మాదిరిగానే పారద ర్శకమైన పాలన అందిస్తాం. పాదయాత్రలో జీవో 1 తెచ్చి నా గొంతు నొక్కారు. ఏ అధికారులు చట్టాన్ని ఉల్లంఘించారో వారిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి జైలుకు పంపుతాం. నాది కక్షసాధింపు కాదు. అదే సమయంలో తప్పుచేసిన వారిని ఉపేక్షించకూడదు. అటువంటి వారిని వదిలిపెట్టను. చట్టపరిధిలోనే అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటాం. రాజకీయంగా శత్రువులు ఉండరు, రాజకీయ విభేదాలు ఉంటాయి. వ్యక్తిగత కక్షలు, కార్పణ్యాలు మా విధానం కాదు. చంద్రబాబు మాకు నేర్పింది అదే. అధికారంలోకి వచ్చాక అదే పద్ధతిని కొనసాగిస్తాం. ఏ అధికారులైతే చట్టాలు ఉల్లంఘించి ఇబ్బందిపెట్టారో, వారిని వదిలిపెట్టను. పేరుమర్చిపోకుండా రెడ్ బుక్ లోరాశా. అది కక్షసాధింపు కాదు.

## ప్రకాశం జిల్లాను ఫార్మా హబ్‌గా మారుస్తాం..

ప్రకాశం జిల్లానుంచే రాష్ట్రంలో మార్పు మొదల్కెంది. మహానాడులో మీరు చూపిన ప్రేమ, ఆప్యాయతలే కూటమిని గెలిపించబోతుంది. పౌరుషానికి మారుపేరు ప్రకాశం జిల్లా, పౌరుషం అంటే గుర్తు వచ్చేది ఒంగోలు గిత్త. ప్రకాశం జిల్లా అంటే నాకు ప్రత్యేక అభిమానం. 2019లో ఎదురుగాలిలోనూ నలుగురు శాసనసభ్యులను గెలిపించారు. ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుని చూసే బాధ్యత తీసుకుంటా. వెలిగొండ ప్రాజెక్టు, కాల్వలు తొలి ఏడాది పూర్తిచేసి సాగు-తాగునీరు అందిస్తాం. నేషనల్ ఇండస్ట్రియల్ జోన్‌కు గతంలో భూకేటాయింపులు చేశాం. ప్రజా ప్రభుత్వ, వచ్చాక అక్కడ పరిశ్రమలు తెస్తాం. ప్రకాశం జిల్లాను ఫార్మాహబ్ చేసే బాధ్యత నేను తీసుకుంటా. పాదయాత్రలో యువగళం పవర్ స్పష్టమైంది. మే 13న ఎన్నికల్లో యువత అంతా ఓటువేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ కంచుకోట అని నిరూపించండి. పాదయాత్రలో అనేక సమస్యలు నాకుచెప్పారు. అవన్నీ మేనిఫెస్టోలో పెట్టాం. నేను జాతీయ ప్రధాన కార్యదర్శిని. అధికారంలోకి వచ్చిన వెంటనే సంబంధిత మంత్రికి పంపి అమలయ్యేలా చూస్తాం.

## బెట్టింగ్ స్టార్..ఒక్క ఇళ్లయినా కట్టారా?

దామచర్ల జనార్దన్ 2500 కోట్లతో ఒంగోలును అభివృద్ధి చేశారు. రోడ్లు, డ్రైన్లు, నిరుపేదలకు ఇళ్లు కట్టించారు. గత ఎన్నికల్లో మీరు బెట్టింగ్ స్టార్‌ను గెలిపించారు. ఆయన ఒక్క ఇళ్లయినా కట్టారా? ఒంగోలులో ఎక్కడ చూసినా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లే కన్పిస్తున్నాయి. ప్రత్యేక విమానంలో రష్యా వెళ్లి బెట్టింగులు వేశారు. అనిల్ యాదవ్‌తో పోటీపడుతున్నారు. డబ్బులు లేకపోతే కంపెనీల నుంచి, గ్రానైట్ ఫ్యాక్టరీల నుంచి వసూలు చేశారు. ఒంగోలు ప్రజలు ఆలోచించండి. ఒంగోలు ప్రజలు ఎవరు కావాలో ఆలోచించండి. మీకు ఎలాంటి నాయ కత్వం కావాలో ఆలోచించండి. సమయం లేదు మిత్రమా... రెండువారాలే కీలకం. యువకులంతా ఆలోచించండి. ఫోన్‌లో తెలిసిన వారిని చైతన్యం తీసుకురండి. భారీ మెజారిటీతో డిజెని గెలిపించండి.

## ఒంగోలును దత్తత తీసుకుని అభివృద్ధి చేయండి

దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ...రాబోయే 12రోజులు కసిగా పనిచేయాలి. ప్రతిఒక్కరూ మంచి మెజారిటీతో ఒంగోలులో టిడిపి జెండా ఎగురవేసేలా కష్టపడాలి. గత ప్రభుత్వ హయాంలో 2600 కోట్లతో అభివృద్ధి చేశాం. తాగునీటి స్కీమ్ 165 కోట్లు వెచ్చించాం. వాసు 2 కి.మీ. పైప్ లైన్ వేయలేకపోయారు. అధికారంలోకి వచ్చాక ఏడాదిలో నీటి సమస్య పరిష్కరించాలి. పోతురాజు కాల్వ సమస్య ఉంది. వర్షంపడితే ఇబ్బందులు పడుతున్నాం. గతంలో 85 కోట్లు మంజూరు చేయించాం. వైసీపీ వచ్చాక కాంట్రాక్టర్ వదిలేశారు. ఆ పనిని క్యాన్సిల్ చేశారు. టిడ్కో ఇళ్లు 80 శాతం కంప్లీట్ చేశాం. 6 వేల మందికి ఇళ్లు ఇవ్వాలి. వైసీపీ వారు దొంగపట్టాలు ఇచ్చారు. ప్రజాప్రభుత్వం వచ్చాక పేదలకు 2 సెంట్లు ఇవ్వాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజి పూర్తిచేయాలి. ప్రభుత్వం రాగానే పూర్తిచేయాలి. ఒంగోలును దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని దామచర్ల జనార్దన్ కోరారు.

## యువత ప్రశ్నలకు నారా లోకేష్ సమాధానాలు

**ప్రశ్న: జగన్ రెడ్డి ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యో గాలు, ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ, ప్రతి ఏడాది జాబ్ కేలండర్ విడుదల చేస్తామని జ్ఞానభేరీ కార్యక్రమాలు నిర్వహించి జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో 99శాతం అమలు చేశామంటున్నారు. వాటిల్లో ఇవి ఉన్నట్టా, లేనట్టా? యువత ఉన్నట్టా, లేనట్టా? మీరు ఎలా చూస్తారు?**

**నారా లోకేష్:** ఆనాడు జగన్ రెడ్డి ఒక్క అవకాశం అడిగారు. ఆ మాయలో ప్రజలు పడ్డారు. ఈ రోజు తీవ్రంగా నష్టపోయారు. ప్రధానంగా యువత ఎక్కువగా నష్టపోయింది. పరిశ్రమలు లేవు, ఉద్యోగాలు లేవు. ఉన్న పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమికొట్టారు. ఆనాడు ఒంగోలు జిల్లాకు ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమ తీసుకువచ్చాం. సుబాబు రైతులను ఆదుకోవడంతో పాటు 12 వేల ఉద్యోగాలు కల్పించేందుకు పరిశ్రమ తీసుకువచ్చాం. ఆ ఒప్పందం రద్దు చేశారు. లూలు, అమర్ రాజా, ఫాక్స్ కాన్ లాంటి అద్భుత పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. ఒక యువకిడిగా బాదపడ్డా. పరిశ్రమలు తీసుకువచ్చేందుకు చాలా కష్టపడ్డా. ఫైల్స్ పట్టుకుని తిరిగాం. యువగళం పాదయాత్ర ద్వారా జగన్ రెడ్డి విధ్వంసంపై చైతన్యం తీసుకువచ్చా. ఇదే యువత మే 13న జగన్ రెడ్డిని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

**ప్రశ్న: ఆ భరోసా పాదయాత్రలో మీరు కల్పించగలిగారని అనుకుంటున్నారా?**

**నారా లోకేష్:** అది ప్రజలే నిర్ణయిస్తారు. పాదయాత్రలో అన్ని వర్గాలను కలిశా. ప్రజల మస్యలు నేరుగా తెలుసుకున్నా. ఆయా సమస్యలకు పరిష్కారంగా ఇచ్చిన హామీలు మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. అందులో మొదటి హామీ 20 లక్షల ఉద్యో గాలు. ఏ ప్రభుత్వం కూడా ఇన్ని లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వలేదు. మేం చెప్పాం. అదీ మాకున్న చిత్తశుద్ధి.

**ప్రశ్న: నేను హిందూపూర్ నుంచి పెనుకొండ వస్తున్నప్పుడు కియా పరిశ్రమ చూసి చాలా ఆనందపడ్డా. నా రోమాలు నిక్కపొడుచుకున్నాయి. కియా కోసం మీరు పడిన కష్టం చూసి ఇది చెబుతున్నా. పరిశ్రమల పంట ద్వారా యువతలో విశ్వాసం నింపుతారని భరోసా ఇస్తారా?**

**నారా లోకేష్:** అనంతపురం జిల్లా అంటే వెనుకబడిన జిల్లా. అలాంటి జిల్లాకు కార్లు తయారు చేసే పరిశ్రమ తీసుకువచ్చాం. చిత్తురూ జిల్లాకు టీవీ, సెల్ ఫోన్లు తయారుచేసే పరిశ్రమలు



తీసుకుచ్చాం. అందుకే ప్రకాశం జిల్లాను ఫార్మా హబ్‌గా తయారు చేస్తాం. ఒక్కో జిల్లాకు ఒక్క ప్రాధాన్యత ఇస్తాం. అప్పుడే ఎకో సిస్టమ్ వస్తుంది. ఆ దిశగా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.

**ప్రణయ్‌కుమార్ కొల్లం, ఒంగోలు:** ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంలో చదువుకుని రాజధాని లేక ఉద్యోగాల కోసం ఎక్కడె క్కడికో వెళ్తున్నాం. నేను బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాను. బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై ఇప్పటికే అభివృద్ధి చెందాయి. జగన్ దయవల్ల రాజధాని లేని రాష్ట్రంలో బతకాల్సిన కర్మపట్టిందని బాధ పడు తున్నాం. అమరావతిని అభివృద్ధి చేసి, పరిశ్రమల ద్వారా ఇక్కడే ఉద్యోగాలు కల్పించాలని మాలాంటి యువత కోరుకుంటున్నాం.

**లోకేష్:** ఒక్క నెల ఓపికపట్టండి. ఆగిపోయిన అమరావతి పనులు ప్రారంభిస్తాం. మీ లాంటి యువకులు ఒంగోలు నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సిన పనిలేకుండా ఇక్కడే ఫార్మా రంగాన్ని అభివృద్ధి చేస్తాం. విశాఖకు ఐటీ పరిశ్రమలు తీసుకువస్తాం. ఒకే రాష్ట్రం- ఒకే రాజధాని- జై అమరావతి మా నినాదం.

**యువతి:** ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది సాధ్యమేనా? అంత కాన్ఫిడెంట్‌గా ఎలా చెప్పగలుగుతున్నారు? దీనికి మీ ప్లాన్ ఏంటి? ఇదేమైనా ఎలక్షన్ జిమ్మిక్కా?

నారా లోకేష్: మనకొక బ్రాండ్ ఉంది. ఆ బాండ్ పేరు చంద్రబాబునాయుడు. ఆనాడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఎవరు, ఆనాడు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసింది ఎవరు.. సీబీఎన్, ఐఎస్‌బీ తీసుకువచ్చింది ఎవరు.. చంద్ర బాబు. కియా పరిశ్రమ తీసుకువచ్చింది ఎవరు, హెచ్ సీఎల్ తీసుకువచ్చింది ఎవరు.. చంద్ర బాబునాయుడు. ఏపీలో 6 లక్షల ఉద్యోగాలను టీడీపీ ప్రభుత్వం కల్పించిందని స్వయంగా వైసీపీ ప్రభుత్వమే అసెంబ్లీలో ఒప్పుకుంది. చిత్తూరుకు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్, కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలు తీసుకువచ్చాం. ఇప్పుడు కంపెనీలు వెయిటింగ్.. ఎప్పుడు ఈ బ్యాండేజ్ బబ్లూ వెళ్లిపోతాడా అని? ఈ బ్యాండేజ్ బబ్లూను పంపిస్తే వంద రోజుల్లో కంపెనీలు నెలకొల్పుతామని పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు. చంద్రబాబు బ్రాండ్ విలువ నాకు తెలుసు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం.

**ప్రశ్న: పాదయాత్రలో రాజ్యాంగం పట్టుకుని చిత్తూరులో ఓ డీఎస్పీతో ఫైట్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రతిసారి ప్రజాస్వామ్యం అని మీరు అంటుంటే నాకు ఈ ప్రశ్న అడగాలని అనిపించింది. హెల్దీ డెమోక్రసీ, ట్రాన్స్‌పరెన్సీ అంటే ఏమిటి?**

**నారా లోకేష్:** ప్రజాస్వామ్యంలో జ్యుడీషియరీ, మీడియా, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు కొన్ని బాధ్యతలు ఉన్నాయి. అధికారంలో ఉన్న ప్రభుత్వం వారిని ఇబ్బంది పెట్టకూడదు. వారి బాధ్యతలు నెరవేర్చుకునేలా చేయాలి. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో ఎవరు మాట్లాడినా కేసు. నాపై 23 కేసులు పెట్టారు. నాపై ఎస్సీ, ఎస్టీ, హత్యాయత్నం కేసులు ఉన్నాయి. ప్రజల తరపున, యువత తరపున పోరాడినందుకు కేసులు పెట్టారు. ఇది మంచిది కాదు. శాసనసభలో మా తల్లిని అవమానించారు. నిన్నగాక మొన్న డీప్ ఫేక్ వీడియో కూడా విడుదల చేశారు. ప్రజల తరపున పోరాడితే మానసికంగా ఇబ్బంది పెట్టడమే వారికి తెలుసు. వెనక్కి తగ్గుతారని వారి ఆలోచన. అయినా తెలుగుదేశం-జనసేన పార్టీ తగ్గేదే లేదు. 4 సంవత్సరాల 11 నెలలుగా వీరు చేస్తున్న తప్పులను ప్రజల్లో నిలదీశాం. ఇక ఉంది 13 రోజులే. టీడీపీ తరపున బాగా చదువుకున్న వారు బరిలో ఉన్నారు. వారిని అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత యువతపై ఉంది. అప్పుడే హెల్తీ డెమోక్రసీ ఏర్పడుతుంది.

**ప్రశ్న: ఏం జరిగితే రాష్ట్రంలో హెల్తీ డెమోక్రసీ వస్తుంది?**

**నారా లోకేష్:** గతంలో వైఎస్ ఉన్నప్పుడు శాసనసభలో మంచి చర్చలు జరిగేవి. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా అద్భుతమైన చర్చలు జరిగేవి. ఇప్పుడు వైకాపాలో రౌడీలు గూండాలు, గంజాయి బ్యాచ్. అసెంబ్లీలో వీరితో ఎలా వ్యవహరించాలో కూడా తెలియదు. గట్టిగా మాట్లాడితే అవమా నిస్తారు. గట్టిగా నిలదీస్తే శాసనమండలిలో నాపై దాడి చేశారు. సన్నబియ్యం సన్నాసి కౌన్సిల్ లో షరీఫ్ గారిని అవమానించారు. అలాంటి వారు శాసనసభ, మండలికి వస్తే హెల్తీ డెమోక్రసీ ఉండదు. ప్రజలపై బాధ్యత ఉంది. రాష్ట్రానికి సమర్థ నాయకత్వం ఎవరు వహిస్తారో, నియోజక వర్గంలో ఎవరు అభివృద్ధి చేస్తారో వారినే గెలిపించాలి.

**ప్రశ్న: పారదర్శక ప్రభుత్వం అంటే మీరు ఎలా నిర్వచిస్తారు?**

**నారా లోకేష్:** గతంలో మేం చేసి చూపించాం. నేను పంచాయతీరాజ్, ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు ఏం సాధిం చానో పారదర్శకంగా ప్రజల ముందు పెట్టాం. చంద్రబాబు ప్రతి జీవో ప్రజల ముందు పెట్టారు. ఇప్పుడు జీవోలు రహస్యంగా పెడుతున్నారు. అర్థరాత్రి దొంగ జీవోలు విడుదల చేశారు. గతంలో ఏ విధంగా పారద ర్శకంగా వ్యవహరించామో అలానే చెస్తాం.

**గాయత్రి:** వైసీపీ పాలనలో చాలా అరాచకాలు జరిగాయన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సినిమా చూపిస్తా మంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచకాలు చేస్తామం టున్నారా, ఇవన్నీ కొనసా గాల్సిందేనా?

**నారా లోకేష్:** నాపై 23 కేసులు పెట్టారు. 2019కు ముందు నాపై ఒక్క కేసు లేదు. నన్ను 6,7సార్లు పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. పోలీస్ స్టేషన్ అత్తగారి ఇల్లులా మారిపోయింది. జీవో నెం.1 తీసుకువచ్చి పాదయాత్రలో మైక్ పట్టుకుని మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. తప్పు చేసిన అధికారులపై న్యాయవిచారణ చేసి జైలుకు పంపిస్తాం. తప్పుచేసిన వారిని ఉపేక్షించకూడదనేది నా ఉద్దేశం. నాది కక్షసాధింపు కాదు. రాజ్యాంగాన్ని కాపా డాల్సిన వారు కాలరాశారు. అందుకే వారిని నేను వదిలిపెట్టనని చెప్పా. నేను చట్టాన్ని పాటించి తప్పుచేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటా.

**యువకుడు:** 2019లో ప్రకాశం జిల్లా నుంచి ఎక్కువ స్థానాల్లో టీడీపీని గెలిపించాం. రేపు కూడా ఎక్కువ స్థానాల్లో గెలిపిస్తాం. మంగళగిరి మాదిరిగానే ప్రకాశం జిల్లాను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలి?

**నారా లోకేష్:** నేను మంత్రిగా ఉన్నప్పుడు ప్రకాశం జిల్లాలో ఎక్కువ నిధులు ఖర్చు చేశాం. ఆనాడు మేం కట్టిన డ్రైయిన్లే, రోడ్లే ఉన్నాయి. దామరచర్ల జనార్థన్ నాయకత్వంలో 2,500 కోట్లు ఖర్చుచేశాం. నూటికి నూరు శాతం ఎమ్మెల్యే స్థానాలు మాకు ఇవ్వండి. పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే బాధ్యత నేను తీసుకుంటా. పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. సాగునీరు, తాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం ప్రాజెక్టు చేపడితే రద్దు చేశారు. తాగునీరు ఇచ్చేందుకు కూడా ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు.

**రామకృష్ణారెడ్డి:** ఇంతమంది ఆలోచనలు తీసుకుని, వారి ప్రశ్నలకు సమాధానం చెబుతున్నారంటే మీ దమ్ము, ధైర్యం అర్థమవుతోంది. పరదాలు కట్టుకుని తిరుగుతున్న ముఖ్యమంత్రి దమ్ము ఏంటో, మీ దమ్ము ఏంటో అర్థమవుతోంది. వైఎస్ షర్మిల క్రిస్మమస్ కు శుభాకాంక్షలు చెబుతూ గ్రీటింగ్ కార్డు పంపారు. మీరు తిరిగి ట్వీట్ చేస్తూ రివిషెస్ చెప్పారు. మీరు కావాలనే చేశారా?

**నారా లోకేష్:** మనకు రాజకీయంగా ప్రత్యర్థులు ఉండవచ్చు. వ్యక్తిగతంగా శత్రువులు ఉండరు. నాకు షర్మిల క్రిస్మస్ పండుగకు కేక్ పంపారు. అలా పంపడం నాకు నచ్చింది. నేను థ్యాంక్స్ చెబుతూ ట్వీట్ చేశా. ఆమె నెంబర్ నావద్ద లేదు. మేం ప్రతి దీపావళికి మా తల్లి గారు హెరిటేజ్ నుంచి గిఫ్ట్ ప్రొడక్ట్స్ అందరికీ పంపేవారు. ఇది ఒకరినొకరు గౌరవించుకోవడంలో భాగమే. వేరే ఆలోచన నాకు లేదు. ప్రతి ట్వీట్‌ను రాజకీయ కోణంలో చూడవద్దు. మానవత్వం చూడాలి. బ్యాండేజ్ బబ్లూకి మానవత్వం ఉండకపోవచ్చు. మా పోరాటం వ్యక్తిగతంగా కాదు.. వైఎస్ పై వ్యక్తిగతంగా మేం ఎప్పుడూ మాట్లాడలేదు. చంద్రబాబు గారు మాకు నేర్పించిన సిద్ధాంతాలకు మేం కట్టుబడి ఉంటాం.


**యువకుడు:** రాజకీయాలు కాకుండా వ్యక్తిగతంగా అయితే మీరు చాలా మందికి ఇనిస్పిరేషన్. గతంలో కంటే మీరు చాలా మారిపోయారు. ఏ సినిమా హీరో మారనంతగా మీరు మారిపోయారు. పథకాలు ఇస్తే రాష్ట్రం శ్రీలంకలా మారిపోతుందని చెబుతున్నారు. మీరు కూడా మూడు రెట్లు ఎక్కువ ఇస్తామంటున్నారు. ఇదెలా సాధ్యం?

**నారా లోకేష్:** సూపర్ సిక్స్ లో మొదటి హామీ 20 లక్షల ఉద్యోగాల కల్పన. అప్పులు చేసి సంక్షేమం కాదు.. అభివృద్ధి చేసి ఆ వనరులతో సంక్షేమం చేస్తాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఏపీ ఏకానమీ రెంటు రెట్లు పెరుగుతుంది. అభివృద్ధి ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద ప్రజల కోసం ఖర్చు చేస్తాం.

**యువతి: నేను డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నా. విద్యాదీవెన బటన్ నొక్కుతారు కానీ, డబ్బులు పడటం లేదు. దీంతో హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. పీజీకి స్కాలర్ షిప్పులు తీసేశారు. మాలాంటి వారు డిగ్రీతోనే చదువు ఆపేయాలా?**

**నారా లోకేష్:** గతంలో స్కూల్ ఫీజ్ రీయింబర్స్ మెంట్, పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్ సమయానికి ఇచ్చేవాళ్లం. విదేశీ విద్య పథకాన్ని తీసుకువచ్చాం. జగన్ వచ్చిన తర్వాత నాశనం చేశారు. రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత పాత విధానం తీసుకువస్తాం.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, మే 2024



# జగన్‌పై తిరుగుబాటు పులివెందుల నుంచే మొదలైంది

- తెలుగు గడ్డమీద పుట్టిన వారంతా నా కుటుంబ సభ్యులే
- సర్వ జనుల సంక్షేమమే ధ్యేయంగా మ్యానిఫెస్టో రూపొందించాం
- ముస్లింలకు న్యాయం చేసే ఏకైక పార్టీ టీడీపీనే
- జగన్ లాంటి అహంకారులు రాజకీయాలకు పనికిరారు
- వైసీపీ దొంగల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి
- తెనాలి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

**తెనాలి:**
మన మ్యానిఫెస్టోకు, సైకో మ్యానిఫెస్టోకు తేడా ఉందా? లేదా? వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారు, అవకాశాలు, ఆదాయాల్ని కోల్పోయారు. నిత్యవసర ధరలు పెరిగిపోయాయి. సంక్షేమం, అభివృద్ధితో సుపరిపాలన సాధ్యం. పిల్లలకు ఉద్యోగాలు రావాలి, రైతులకు ఆదాయం పెరగాలి. ఆంధ్రా ప్యారిస్ తెనాలి అమరావతిలో భాగం. అమరావతి రాజధాని అయ్యి ఉంటే తెనాలి అభివృద్ధి చెంది ఉండేది. నాడు నేను సైబారాబాద్ కడితే 9 మున్సిపాలిటీలు హైదరాబాద్ లో కలిశాయి. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టు పక్కల అన్ని ప్రాంతాలు బాగుపడ్డాయి. నా తర్వాత



వచ్చిన ముఖ్యమంత్రులెవరూ హైదరాబాద్‌ని విధ్వంసం చేయలేదు. సైకో అమరావతిని విధ్వంసం చేశాడు. ప్రజా వేదిక కూల్చి విధ్వంసంతో పాలన ప్రారంభించారు. చరిత్రలో ఇలాంటి నీచుడిని ఎపుడైనా చూశారా?

## జగన్ లాంటి అహంకారులు రాజకీయాలకు పనికిరారు

రాష్ట్ర విభజనతో అందరూ బాధపడ్డాం. సమైక్యాంధ్ర కోసం పోరాటం చేశాం, కానీ విభజన తప్పలేదు. తెలుగు జాతి కోసం అమరావతికి శ్రీకారం చుట్టి హైదరాబాద్ కంటే ఎక్కువగా అభివృద్ధి చేయాలని సంకల్పించాం. పోలవరం నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ఏడాదిలో పట్టిసీమను నిర్మించి 120 టీఎంసీలతో 30 రోజుల ముందే ఖరీఫ్ పంటకు నీళ్లిచ్చాం. ప్రజా జీవితంలో కక్ష్యలుండకూడదు. నాకు జగన్ కి ఏమైనా ఆస్తులు, పొలం తగాదాలున్నాయా? ప్రజాస్వామ్యంలో నాయకుల మధ్య ఉండేది రాజకీయ విభేదాలు మాత్రమే. కానీ వైసీపీ సైకోలు అసెంబ్లీలో నన్ను, నా కుటుంబ సభ్యుల్ని అవమానించారు. పవన్‌ని బూతులు తిడుతున్నారు. అహంకారులు రాజకీయాలకు పనికిరారు. ఇలాంటి సైకోలను చిత్తు చిత్తుగా ఓడించి ఇంటికి పంపాలి.

నాకు పదవులు కొత్త కాదు, పవన్ సినిమాలు చేసుకుంటే డబ్బులు వస్తాయి, కానీ మేం ఎవరి కోసం కష్టపడుతున్నాం. రాష్ట్రం నిలవాలి, ప్రజలు గెలవాలన్న సంకల్పంతో మేం పొత్తుతో ముందుకొచ్చాం. చిన్న పిల్లలు సైతం టీడీపీ జెండాలు పట్టి..మా భవిష్యత్తు కోసం టీడీపీకి ఓటేయండి మీ గ్రామాల్లో ప్రజలను అడగాలి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడానికి వీల్లేదు...వైసీపీ విముక్త రాష్ట్రమే లక్ష్యంగా పొత్తు తప్పలేదని పవన్ చెప్పారు. పొత్తు కోసం తన సీటును త్యాగం చేసిన వ్యక్తి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, అతన్ని గుర్తుపెట్టుకుంటా న్యాయం చేస్తా. ఈ త్యాగాలకు పలితాలు కనపడాలంటే భారీ మెజార్టీతో నాదెండ్ల మనోహన్‌ర్‌ని ఎమ్మెల్యేగా, ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్‌ని గెలిపించాలి. మనోహర్‌కి పడే ప్రతి ఓటు చంద్రశేఖర్‌కి పడాలి, చంద్రశేఖర్ కి పడే ప్రతి ఓటు మనోహర్ కి పడాలి.

## ముస్లింలకు న్యాయం చేసే ఏకైక పార్టీ టీడీపీనే

టీడీపీ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల పొట్ట కొట్టిన జగన్ పేదల మనిషా? చంద్రన్న భీమా కింద ఎవరైనా చనిపోతే రూ. 5 లక్షలిచ్చి ఆకుంటుబాన్ని ఆదుకున్నాం. ముస్లింలకు రంజాన్ తోఫా రద్దు చేశాడు. నాడు దుల్హన్ కింద 36 వేల మంది ముస్లిం యువతులకు పెళ్లికానుకలు ఇచ్చాం. ముస్లింల రిజర్వేషన్ల కోసం సుప్రీం కోర్టులో న్యాయవాదిని పెట్టి మీ తరపున పోరాటం చేశాం. మసీదులకు ఆర్థిక సాయం చేశా, షాదీ ఖానాలు నిర్మించాం. విదేశీ విద్య ఇచ్చాం, ఇమామ్, మౌజమ్ లకు వేతనాలిచ్చాం. నేను వస్తే మసీదులు కూలుస్తానని జగన్ అనటం సిగ్గుచేటు, మసీదులు కూల్చేది జగన్ , కట్టేది నేను. ఎవరైనా మసీదులు కూల్చితే తాటతీస్తా. ఎన్.ఆర్సీ బిల్లుకు పార్లమెంట్ లో సపోర్ట్ చేసింది వైసీపీ కాదా? వైసీపీ గెలిచినా బీజేపీకి సపోర్ట్ చేస్తారు, రహస్యంగా ఒప్పందాలు చేసుకునే



వ్యక్తి నన్ను విమర్శిస్తారా? నేను బహిరంగం పొత్తు పెట్టుకున్నాం. రాష్ట్రం కోసమే పొత్తు. జగన్ రూ. 13 లక్షల కోట్లు అప్పులు చేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం సహాయం లేకపోతే నిస్సహాయ స్థితిలో ఉండాల్సి వస్తుంది. అందుకే మీ అందరికి చెప్పి పొత్తు పెట్టుకున్నా.

## జగన్‌పై తిరుగుబాటు పులివెందుల నుంచే మొదలైంది

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వస్తే మీ భూములు మీ పేర్ల మీద ఉండవు. పులివెందులలో బాస్కర్ రెడ్డి అనే వ్యక్తి....మా భూములపై మీ భర్త పోటో ఏంటని జగన్ సతీమణి భారతిరెడ్డిని నిలదీశాడు. జగన్‌పై తిరుగుబాటు పులివెందుల నుంచే ప్రారంభమైంది. ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలి. రాష్ట్రానికి పట్టిన సైకో భూతాన్ని వదలించుకోవాలి. క్లైమోర్ బాంబులకే భయపడని నేను, గబ్బర్ సింగ్ లాంటి పవన్ ఈ సైకో బెదిరింపులకు భయపడతామా? నువ్వు రౌడీయిజం చేయడానికి ఇది పులివెందుల కాదు, తెలుగు జాతి తెలివైన జాతి సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాతపెడతారు.

## సర్వ జనుల సంక్షేమమే ధ్యేయంగా మ్యానిఫెస్టో రూపొందించాం

నాయకునికి చేయగలనన్న నమ్మకం ఉండాలి. 2019 లో మనం ఇచ్చిన ఖజానా జగన్‌కి బటన్ నొక్కడానికి ఉపయోగపడింది. కమీషన్ల కోసం పరిశ్రమలు వెళ్లగొట్టారు, అమరావతిని నాశనం చేశారు. పోలవరాన్ని ఆపేశారు, అప్పులు చేశారు. ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారు, మద్యం పై వచ్చే ఆదాయం తాకట్టు పెట్టారు. చేతకాదని జగన్ చేతులెత్తేశాడు. జగన్ మ్యానిఫెస్టో వెల వెలబోతే మన మ్యానిఫెస్టో కళకళలాడుతోంది. నాకు నమ్మకం ఉంది, సంపద సృష్టిస్తా దాన్ని పేదలకు పంచుతా. పెమ్మసాని చంద్రశేఖర్ అమెరికా లాంటి దేశంలో బ్రహ్మాండంగా రాణించారు. అది మన తెలుగు జాతి సత్తా. నన్ను అరెస్ట్ చేసిన సమయంలో 70 దేశాల్లో నిరసనలు చేశారు, అన్నిదేశాల్లో మన వాళ్లు స్థిరపడ్డారు. ఇంత తెలివి ఉండి కూడా సైకో చేతిలో నిస్సహాయులుగా మిగిలిపోయాం.

హైదరాబాద్‌లో మనం చేసిన అభివృద్ధిని తర్వాత ముఖ్యమంత్రులు విధ్వంసం చేయలేదు, ఎవరైనా తాను చేసిన అభివృద్ధి ఉండాలి, అది కొనగసాగాలి దాని పలితాలు సమాజానికి అందాలని కోరుకుంటారు. అది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ లో జరిగింది, తెలుగు జాతికి ఆ ఫలితాలు దక్కాయి. నేడు ఒక సైకో ఇక్కడ మొత్తం నాశనం చేశాడు. రాజధాని కూడా లేకుండా సైకో ఏపీ పరువు తీశాడు. అందరం కలిసి సమైక్యంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లి దేశంలోనే నెం.1 రాష్ట్రంగా చేయాలన్నదే నా సంకల్పం.

భారతదేశాన్ని 2027 నాటికి ప్రపంచలో నెం.1 దేశంగా చేయాలన్నది మోదీ ఆశయం. నేను ఎప్పుడో విజన్ 2020 తయారు చేశా ఆంధప్రదేశ్ కి అది నిజమైంది. ఇప్పుడు నా ఆశయం 2047 కి ప్రపంచలోనే తెలుగు జాతి నెం. 1 గా ఉండాలన్నదే నా ఆశయం.

## తెలుగు గడ్డమీద పుట్టిన వారంతా నా కుటుంబ సభ్యులే

క్రిష్టియన్, ముస్లిం..అన్ని కులాలు, మతాలు తెలుగు గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరూ నా కుటుంబ సభ్యులే, ఎవరి నమ్మకాలు వారికుంటాయి, ఆధ్యాత్మిక వెలుసుబాట్లు ఉంటాయి. అందరి అభివృద్ధే నా ఆశయం. పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే




లక్ష్యం. టెక్నాలజీ ద్వారా తక్కువ కష్టంతో ఎక్కువ పనులు చేసి ఎక్కువ ఆదాయం పొందేలా చేస్తాం. ప్రజలే మన ఆస్తి, ఐదు కోట్ల మందిని సక్రమంగా నడిపిస్తే ప్రగతి సాధించి బ్రహ్మాండమైన సంపద సృష్టించటం. పెంచిన సంపద పేదలకు పంచుతాం. మీ జీవితాల్లో వెలుగులు తెచ్చేలా మ్యానిఫెస్టో రూపొందించాం.

## తెనాలి ఎమ్మెల్యే దొంగ

తెనాలి చరిత్రలో ఎన్నడూ లేని అరాచకాలు వైసీపీ పాలనలో జరిగాయి. తెనాలి ఎమ్మెల్యే శివకుమార్ సెంటు పట్టా భూమిలో రూ. 80 కోట్లు దోచుకున్నాడు. మున్సిపల్ ఎన్నికల సమయంలో వైసీపీ దొంగలే వెళ్లి.. మన అభ్యర్థి ఇంట్లో మద్యం బాటిల్లు పెట్టి అక్రమ కేసు పెట్టాలని చూశాడు. సీసీ కెమెరాలు ఉండటంతో వైసీపీ దొంగలు దొరికారు. ప్రశ్నిస్తే మీ ఇంట్లో గంజాయి, డ్రగ్స్, మద్యం పెట్టి అరెస్ట్ చేస్తామంటూ బెదిరించాడు. అంతటి దుర్మార్గుడు ఈ ఎమ్మెల్యే. వెంచర్లు వేయాలంటే శివకుమార్ టాక్స్ కట్టాలి. రేపు మళ్లీ గెలిస్తే శివకుమార్ ట్యాక్స్ చట్టం తెస్తాడు. ఆర్యవైశ్యులపై దాడి చేస్తారా? ఖబడ్దార్ జాగ్రత్త. మార్కెట్ వ్యాపారుల నుంచి ప్రతి నెల రౌడీలను పంపి మామూళ్లు వసూలు చేస్తున్నారు. రోజు కొన్ని వందల లారీలు ఇసుక అమ్ముకుంటున్నాడు. ఇలాంటి వ్యక్తి స్వాతి ముత్యం అని సీఎం అంటున్నాడు.

అవినాష్ రెడ్డి చిన్న పిల్లాడు అంట. బాబాయిని లేపేసిన వ్యక్తి అమాయకుడా? టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగిస్తాం. సైకోకి వ్యతిరేకంగా గ్రామాలు గ్రామాలు తిరగబడాలి, ఓటు వేయకపోతే ఏమవుతుందని ఇంట్లో పడుకోవద్దు. గొడ్డలి మీ ఇంటికి వస్తుంది, సమర్ధవంతమైన ప్రభుత్వం లేకపోతే ప్రజలకు రక్షణ ఉండదు. మీ ఇంట్లో నుంచి బయటకెళ్లిన ఆడబిడ్డ మళ్లీ తిరిగొస్తుందన్న నమ్మకం ఉండదు.



మీ ఇళ్లు, ఆస్తులు కబ్జా చేస్తారు, మీరు ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటారు. గుంటూరులో రంగ నాయకమ్మ అనే మహిళ సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు హైదరాబాద్ కి పారిపోయే పరిస్థితి వచ్చింది. ఆరుద్ర అనే అమ్మాయి ఆస్తి మంత్రి కబ్జా చేస్తే వారణాసికి వెళ్లి తలదాచుకుంది.

వైసీపీ మళ్లీ గెలిస్తే ఇంతకంటే దారుణాలు జరుగుతాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఓటు వజ్రాయుధం. బాధ్యత లేకుండా వ్యవహరిస్తే దెబ్బతింటాం. రూ. 5 వేలు రూ. 10 వేలు తీసుకుని ఓటేస్తే జీవితాలు మారవు, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాతో వేల కోట్లు దోచుకున్న దొంగలు వైసీపీ నేతలు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, ఈ దొంగల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు.





జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 01, మే 2024






## మంగళగిరిని గోల్డెన్ హబ్‌గా తయారుచేస్తాం

- చేనేత, స్వర్ణకారులను ఆదుకుంటాం
- ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రోత్సాహకాలు అందిస్తాం
- ఎన్నికల ప్రచారంలో నారా బ్రాహ్మణి భరోసా

**మంగళగిరి:**

చంద్రబాబు పాలనలో అమరావతికి వచ్చి వెళ్లే వారితో మంగళగిరిలో వ్యాపారాలు బాగా సాగాయని, గడిచిన ఐదేళ్లుగా వ్యాపారాలు లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నారా బ్రాహ్మణి ఎదుట చేనేత వ్యాపారులు,



స్వర్ణకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రాహ్మణి మంగళవారం మంగళగిరిలోని పలు కాలనీల్లో పర్యటించారు. షరీఫ్ బజార్‌లో బంగారు షాపులు, ఆభరణాల తయారీ యూనిట్‌ను పరిశీలిం చారు. వ్యాపారాలు సాగుతున్న తీరు, బంగారం తయారీ విధానం గురించి షాపుల యజమా నులను అడిగి తెలుసుకున్నారు. ఓ జ్యువెలరీ షాపులో స్వయంగా జుమ్కీలు కొనుగోలు చేశా రు. లోకేష్‌ను గెలిపించడం ద్వారా మంగళగిరిని గోల్డెన్ హబ్‌గా తయారుచేసుకుందామని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు.

### చేనేతకు కేరాఫ్ మంగళగిరి

మంగళగిరిలో చేనేతకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని బ్రాహ్మణి అన్నారు. ప్రచారంలో భాగంగా పలు షాపుల్లో చేనేత వస్త్రాలను స్వయం గా పరిశీలించారు. అనంతరం మంగళగిరి పట్టు చీరలను కొనుగోలు చేశారు. ఎన్నికల తర్వాత లోకేష్‌తో కలిసి మంగళగిరిలో పర్యటిస్తానని చెప్పారు.

### పచ్చళ్ల తయారీ కేంద్రం పరిశీలన

మంగళగిరి పట్టణంలో విజయ పచ్చళ్ల తయారీ కేంద్రాన్ని నారా బ్రాహ్మణి పరిశీలించారు. వర్కర్లతో కలిసి ఆవకాయ పచ్చడిని కలిపారు. నిర్వాహకులు తయారు చేసిన కొత్త



ఆవకాయ పచ్చడిని రుచి చూశారు. పచ్చడి తింటుంటే చిన్నప్పుడు అమ్మ పెట్టిన ఆవకాయ గుర్తొస్తోం దన్నారు. చిరు వ్యాపారులు తమ కాళ్లపై తాము నిలబడి ఉపాధి పొందేలా అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. అనంతరం చెరకు రసం అమ్మే మహిళతో మాట్లాడారు. చెరకు రసం తాగారు. తనకు సొంతిల్లు లేదని, లోకేష్‌కు చెప్పి ఇప్పించాలని ఆ మహిళ కోరగా తప్పకుండా సొంతింటి కల నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు.

## గుజరాత్ పెత్తనమో.. తెలంగాణ పౌరుషమో తేల్చుకుందాం

(మొదటిపేజీ తరువాయి..)

మార్చలేదు..కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ గ్రామాన్ని రెవెన్యూ విలేజ్‌గా మార్చి మా చిత్తశుద్ధిని చాటుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో కార్యకర్తల బాధ్యత తీరలేదు...మీ బాధ్యత ఇంకా మిగిలే ఉంది.. జరగబోయే ఫైనల్స్‌లో మోదీని ఓడించి కాంగ్రెస్ జెండా ఎగరేయాలి. వరంగల్‌కు ఔటర్ రింగు రోడ్డు రాలేదు.. రావాల్సిన ఎయిర్ పోర్టును మోదీ అడ్డుకున్నారు. ఇదేమని ప్రశ్నించిన నాపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారు. కేసీఆర్ నన్ను అక్రమ అరెస్టు చేసినట్లే... మోదీ కూడా అదే పద్ధతి అవలంభిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోంది. అందుకే 400 సీట్లు కావాలని బీజేపీ కోరుతోంది. బీసీ జనగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. అమిత్ షాను కేసీఆర్ ఆవహించినట్లున్నారు. అందుకే గాంధీభవన్‌కు ఢిల్లీ పోలీసులను పంపించారు. నన్ను అరెస్టు చేయాలని పోలీసులకు ఆదేశించారు. బీజేపీ నాయకులకు చెబుతున్నా గుజరాత్ పెత్తనమా? తెలంగాణ పౌరుషామా? తేల్చుకుందాం అని సవాల్ విసిరారు. రజాకార్లను దిగంతాలకు తరిమిన చరిత్ర ఈ తెలంగాణ గడ్డది. ఈ ఎన్నికలు గుజరాత్ పెత్తనానికి.. తెలంగాణ పౌరుషానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు. ఢిల్లీ పోలీసులను కాదు.. సరిహద్దులో సైనికులను తెచ్చుకో.. భయపడేది లేదు. ఈ ఫైనల్స్‌లో మనం గెలవాలి.. మనం నిలవాలి. 12 సీట్లు ఇస్తే హంగ్ వస్తుందని.. నామా నాగేశ్వరరావు మంత్రి అవుతారని కేసీఆర్ అంటున్నారు.

ఇండియా కూటమిలో కేసీఆర్ ను చేర్చుకునే ప్రసక్తి లేదు. ఇక ఆయన కలిసేది బీజేపీతోనే అనే విషయం స్పష్టమైంది. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకున్న కేసీఆర్ ఎన్నికల తరువాత బీజేపీతో పొత్తు పెట్టుకోబోతున్నారు. బీఆరెస్‌కు ఒక్క ఓటు వేసినా అది మురిగిపోతుంది. కారు కారా?నాకు పోయింది.. ఇక దాన్ని జుమ్మేరాత్ బజార్‌లో తూకానికి అమ్మాల్సిందే. కడియం కావ్యను రెండు లక్షల మెజారిటీతో గెలిపించాలి. వరంగల్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తనదని విజ్ఞప్తి చేశారు.

### కనకదుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ

**విజయవాడ, మహానాడు:**

ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ మంగళవారం ఇంద్ర కీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం నుంచి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొంటారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ప్రచారం నిర్వహిస్తారు. బుధవారం ఉదయం నిమ్మకూరులో ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలకు నివాళులర్పించి తర్వాత గుడివాడలో రోడ్ షో, పెడన, పామర్రులో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.



## జగన్ రెడ్డి ఫొటోను చూస్తే గొడ్డలి గుర్తొచ్చేలా చేస్తున్నారు...



(మొదటిపేజీ తరువాయి..)

కానీ, పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వలేని దద్దమ్మ నాయకుడా? ప్రజా ప్రతినిధా? అని ప్రశ్నించారు. రానున్న ఐదేళ్లలో ఏమి చేయబోతున్నాం? ప్రజల ఆశలను ఎలా తీర్చాలి? అనే అంశాలను దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టోను విడుదల చేశామని వివరించారు. వృద్ధులు, చిన్న పిల్లలు నొక్కే బటన్‌ను ఇంటిలో ఉండి నొక్కుతూ...నేను అంతా చేసేశాను అని జగన్ చెప్పుకుంటున్నాడని ధ్వజమెత్తారు.

### అక్రమ కేసులు పెట్టిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తా

చింతమనేనిపై 43 అక్రమ కేసులు పెట్టారు...నాపైనా కేసులు పెట్టారు. మేము ప్రజల కోసం..ప్రజల భవిష్యత్తు కోసం పనిచేస్తున్నాం...ఎన్ని ఇబ్బందులు పెట్టినా కష్టపడి పనిచేస్తూనే ఉంటాం...మీకు న్యాయం జరిగే వరకు మీకు అండగా నిలుస్తాం. తప్పుడు కేసులు పెట్టిన ప్రతిఒక్కరికీ వడ్డీతో సహా చెల్లించే బాధ్యత నాది...ఎవరూ తప్పుడు కేసులకు భయపడొద్దు. నా మంచితనాన్నే ఇప్పటి వరకు చూస్తున్నారు. రానున్న కాలంలో నా కఠినత్వాన్ని కూడా కొంత మంది చూడబోతున్నారు. నాయకుడికి నాయకత్వ పటిమ, దూరదృష్టి, సమర్థవంతమైన పరిపాలనపై పట్టు ఉండాలి. ఫలితాలు సాధించేవాడు, సుపరిపాలన అందించేవాడే నాయకుడు.

### ఐదేళ్లలో జగన్ బటన్ నొక్కడం తప్ప...పొడిచిందేమీ లేదు

నేను ఏమీ చేయలేను...తాను ఏదో చేస్తాను, పొడుస్తాను అని జగన్ అంటున్నాడు. ఐదేళ్లు జగన్ ఏం పొడిచాడో చూశారు మీరంతా...బటన్ నొక్కి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేశాడు...ఏమీ మిగల్లేదు. జగన్ పాలనలో రేట్లు అన్నీ పెంచేసి బాదుడే బాదుడు... క్వార్టర్ మద్యం ధర గత పాలనలో రూ.60 ఉండేది...ఇప్పుడు రూ.200లకు పెంచేశారు. జగన్ పాలనలో కల్తీ మద్యంతో ఆరోగ్యాలు పాడైపోయి ఆడబిడ్డల మంగళసూత్రాలు తెంచేసిన వ్యక్తి సైకో.

### అబద్ధాలు చెప్పడంలో జగన్ రెడ్డి పీహెచ్‌డీ చేశాడు

జగన్ రెడ్డి అబద్ధాలు చెప్పండలో జగన్ పీహెచ్‌డీ చేశాడు. ఏ యూనివర్శిటీలో చేశాడో మనకు చెప్పడు. జగన్ రెడ్డి బాధితులనే నిందితులను...నిందితులను బాధితులను తన అబద్ధాలతో చేస్తున్నాడు. సొంత బాబాయ్‌ని చంపేసిన వ్యక్తి...నేడు వివేకా కూతురిపై కేసులు పెట్టి వేధిస్తున్నాడు.

### ప్రజల భూములు కొట్టేసేందుకు జగన్ రెడ్డి కొత్త చట్టం

జగన్ రెడ్డి కొత్తగా ఓ చట్టం తెచ్చాడు...దాని పేరు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్. రాష్ట్ర ప్రజలకు తెలియకుండానే ప్రజల ఆస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో మార్చేసి తన పేరుమీద రాసేసుకుంటాడు.. జాగ్రత్త. మీ ఆస్తికి జగన్ రెడ్డి ఓనర్ అయిపోతాడు. పులివెందులలో జగన్ రెడ్డి భార్య ఎన్నికల ప్రచారం చేస్తుంటే...మా పితరుల ఆస్తులపై మీ భర్త ఫొటో ఎందుకు అని పులివెందులలో భాస్కరరెడ్డి అనే వ్యక్తి నిలదీస్తే సమాధానం లేక మౌనం పాటించాల్సి వచ్చింది. మీ ఆస్తులపై సైకో ఫొటో వేసుకుంటున్నాడు. నిద్ర లేచిన వెంటనే సైకో ఫొటో చూడాలని భావిస్తున్నారు..సైకో ఫొటో చూడగానే ప్రజలకు గొడ్డలి గుర్తు రావాలి..ప్రజలు భయపడాలనేదే వైసీపీ లక్ష్యం. ప్రజాస్వామ్యాన్ని జగన్ రెడ్డి అపహాస్యం చేశాడు...భ్రష్టు పట్టించాడు, బెదిరించాడు...ఎక్కడికక్కడ మీ జీవితాలను నాశనం చేశాడు.

### నేను ఒక్కసారి కూడా కరెంటు చార్జీలు పెంచలేదు

గడిచిన ఐదేళ్లలో కరెంటు చార్జీలు తొమ్మిది సార్లు పెంచారు...అసలు కరెంటు చార్జీలు పెంచనని చెప్పి ఇలా చేశాడు. నేను సీఎంగా ఉన్నప్పుడు కరెంటు చార్జీలు ఒక్కసారి కూడా పెంచలేదు. పెట్రోల్, డీజిల్, నిత్యావసరాలు, చెత్తపన్ను, ఇంటిపన్ను, వృత్తి పన్ను ఇలా అన్నిటిపై రేట్లు పెంచేసి బాదేస్తున్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదు... 2019 ఎన్నికల ముందు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ అని ఇష్టమొచ్చినట్లు వాగ్దానాలు చేసి ఒక్కటీ అమలు చేయలేదు. ఇకపై అమలు చేసే అవకాశమూ లేదు.

### జగన్ రెడ్డిది నేరపూరిత రాజకీయం, హత్యారాజకీయం

జగన్ రెడ్డిని నేను చంపుతానని నాపై అభాండాలు మోపుతున్నాడు...బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నాడు. నాకు తెలిసింది అభివృద్ధి రాజకీయాలు...జగన్ రెడ్డికి తెలిసింది నేరపూరిత, హత్యా రాజకీయాలు. హత్యలు చేసి, నేరాలు వేరొకరిపై నెట్టేసి తప్పించుకుని బయట తిరిగే రకం జగన్ రెడ్డి నైజం....హత్యలు చేసిన వాడిని బోను ఎక్కించే రాజకీయాలు చేసే నైజం నాది. 2019 ఎన్నికల ముందు గొడ్డలితో బాబాయ్‌ని చంపేసి ఆ నేరాన్ని నాపై నెపం నెట్టేశారు. కోడికత్తి డ్రామా ఆడాడు. నేడు గులకరాయి డ్రామా. నేటి యువత,



పిల్లలు బ్యాండేజీలు కట్టుకుని వస్తున్నారు...ఏమైంది అని అడిగితే గులకరాయి తగిలిందని చేబుతున్నారు. నేను జగన్ రెడ్డిని చంపడానికి ప్రయత్నం చేస్తున్నానని జగన్ రెడ్డి, తన భార్య, ఏ2 మాట్లాడుతున్నారు...అసత్య ప్రచారాలు చేస్తున్నటు వంటి వాళ్ల నోళ్లకు గట్టిగా వాత పెడితే తప్ప..సిగ్గు రాదు. మీరు చేసే పనులను ప్రత్యర్థులపై నెట్టాలని చూస్తున్నారు...మా ప్రాంతంలో హత్యా రాజకీయాలు లేవు. దెందులూరు, .పశ్చిమగోదావరిలో హత్యా రాజకీయాలు లేవు... పులివెందులలో కూడా లేవు..కానీ, జగన్ రెడ్డి మాత్రమే హత్యా రాజకీయాలకు తెరలేపాడని ధ్వజమెత్తారు.

### వైసీపీ నేతలు కొవ్వెక్కి దళితులను చంపారు

గోదావరి జిల్లాకు చెందిన కారు డ్రైవర్, ఒక ఎస్సీ యువకుడిని చంపి, డోర్ డెలివరీ చేసి అంత్యక్రియలు చేసుకోవాలని చెప్పే పరిస్థితి వచ్చింది...ఇలాంటి దుర్మార్గులకు కొవ్వెక్కిపోయింది...వీళ్ల మక్కెలు విరగ్గొట్టేవాళ్లు లేక ఆటలాడుతున్నారు. దళితులను చంపేవాడిని పక్కన పెట్టుకుని జగన్ రెడ్డి తిరుగుతున్నాడు. ఇలాంటి జగన్ రెడ్డి పాలనలో ప్రజలకు భద్రత లేదు...యువతకు భద్రత లేదు...మహిళలకు భద్రత లేదు. పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టించాను...ఈ విషయంలో ఎవరికీ అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నాను. అభివృద్ధి చేశాను. 28 సార్లు పోలవరాన్ని విజిట్ చేశాను...80 సార్లు వర్చువల్‌గా సమీక్ష చేసి, 72 శాతం ప్రాజెక్టును పూర్తిచేస్తే ఆ ప్రాజెక్టును గోదావరిలో ముంచేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి.

### దెందులూరు ప్రజలకు లిఫ్టులు పెట్టి అయినా నీళ్లు ఇచ్చి ఆదుకుంటా

ఈ ప్రాంతంలో అప్ ల్యాండ్స్, మెట్ట ప్రాంతాలు ఉన్నాయి. పోలవరం, చింతలపూడి పూర్తి అయితే ఈ భూములకు నీరు పుష్కలంగా అందుతాయి. పంటలు బాగా పండి ఆదాయం పెరుగుతుందని నేను ఆశపడ్డాను. దెందులూరు ప్రజల నీటి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైతే రెండు లిఫ్టులు పెట్టి చింతలపూడి లేదా పోలవరం నుండి నీళ్లు తెస్తామని హామీ ఇస్తున్నాను. ఆక్వా రైతులకు రూ.1.50లకే యూనిట్ కరెంటు ఇస్తాను..పామాయిల్‌కు మద్దతు ధర ఇస్తాం..ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం.. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20వేలు ఆర్థికసాయం చేస్తాను. .పామాయిల్ రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందిస్తాను. వ్యవసాయాన్ని ఆధునీకరణ చేస్తాం. యువతకు మెగా డీఎస్సీ ఇస్తాం...మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే చేస్తాను...ఐదేళ్లలో 20ల క్షల ఉద్యోగాలు ఇస్తాం. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి అందిస్తాం...

### ఆడపడుచులను దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టో ప్రకటన

మన మేనిఫెస్టోలో ఆడపడుచులను దృష్టిలో పెట్టుకుని పథకాలు ప్రకటించాము. మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు, ఐదేళ్లలో 90వేలు ఇచ్చే బాధ్యత నాది. జగన్ రెడ్డి అమ్మఒడి అందరికీ ఇస్తానని చెప్పి కటింగులు, ఫిటింగులు పెట్టాడు. మనం అధికారంలోకి వచ్చాక ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఇచ్చి చదివిస్తాను. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తాను. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాను. మహిళలకు రక్షణగా ఉంటాను...ఏ కష్టం వచ్చినా నాకు ఫోన్ చేయండి... మీకు అండగా నిలబడే బాధ్యత నాది. జగన్ రెడ్డి మాదిరిగా నేను రూ.10 ఇచ్చి, రూ.100 దోచేయను. గత ఐదేళ్లలో ఖర్చులు పెరిగాయి....ఆదాయం తగ్గిపోయింది. దీని నుంచి బయటపడేందుకు అప్పుల్లో మునిగిపోయారు. మేం అధికారంలోకి వచ్చాక మీ ఆదాయాన్ని పెంచుతాను..ఖర్చులు తగ్గిస్తాను. మీ జీవన ప్రమాణాలను పెంచు తానని హామీ ఇస్తున్నాను. సైకో మీ ఆదాయాన్ని పెంచడం లేదు...మిమ్మల్ని రేట్లు పెంచి చితక్కొడుతున్నాడు. పామా యిల్ మద్దతు ధర లేదు...వరి పంటకు గిట్టుబాటు ధర లేదు. మేం అధికారంలోకి వచ్చాక సంపదను సృష్టిస్తాను...ఆ ఆదాయాన్ని మీకు పంచుతాను...ఆ తెలివితేటలు టీడీపీకి ఉన్నాయి...పవన్‌కళ్యాణ్‌కు కూడా ప్రజలకు న్యాయం చేయాలనే తపన ఉంది. మనకు కేంద్రం సహకారం కూడా ఉంది...2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయాలని చూస్తున్నాడు. 2047 నాటికి తెలుగుజాతి అగ్ర జాతిగా ఉండాలనే ఆలోచన చేస్తున్నాను. నేను పేదవాళ్ల పక్షపాతిగా ఉంటాను. మీ కష్టాలకు పరిష్కార మార్గాలను కూడా చూపిస్తాను. చేపలు ఇవ్వడమే కాదు...చేపలు పట్టడం కూడా రాష్ట్ర ప్రజలకు నేర్పిస్తాను. మీ ఆదాయాన్ని రెట్టింపు చేస్తాను. జగన్ రెడ్డి జలగ మాదిరి మీ రక్తాన్ని పీల్చేస్తున్నాడని వ్యాఖ్యానించారు.

### లండన్ బాబు పేకాట కంపెనీలు తెచ్చాడు

దెందులూరులో ఓ ఎమ్మెల్యే ఉన్నాడు...దెందులూరును దందాల ఊరుగా మార్చిన వ్యక్తి లండన్ బాయ్. దెందులూరులో ఎలాంటి అభివృద్ధి లేదు...ఐటీ కంపెనీ తెస్తానని చెప్పి తీసుకురాలేదు. లండన్ బాబు తెచ్చిన కంపెనీ...పేకాట కంపెనీ....జూదాలు ఆడుతున్నాడు... ఐటీ చదివాడు...లండన్ పోయాడు...బుద్ధి మంచిదేమో అనుకున్నాను...కానీ ఇలా చేస్తాడని అనుకోలేదు. లండన్ బాబు గుడి, బడి అనే తేడా లేకుండా మద్యం అమ్ముతున్నాడు. పోలవరం కాలువ మట్టి దోచేశాడు...ఇది చాలా పెద్ద నేరం. దీనివల్ల ప్రజల పొలాల్లోకి నీళ్లు వచ్చి పంటలు పాడైపోతాయి. కొల్లేరులో అక్రమంగా చెరువులు తవ్వారు. కొల్లేరు 5 నుంచి 3 కాంటూరుకు రావాలని మీ కోరిక...అధికారంలోకి వచ్చాక మీ కోరికను నెరవేరుస్తాను...కేంద్రంతో ఈ విషయాన్ని చర్చిస్తాను. సెంటు పట్టాల విషయంలో రూ.20 లక్షల భూమిని రూ.40 లక్షలకు కొనుగోలు చేసి డబ్బులు దోచుకున్నారు. జగన్నాథపురం ఎత్తిపోతల పథకానికి తాడేపల్లి నుంచి బటన్ నొక్కాడు..ఒక్క పని కూడా మొదలు పెట్టలేదు. జగన్ రెడ్డి బటన్ నొక్కితే మీ నదిలో ఇసుక మాయమైపోతుంది...మీ పనులు పూర్తికావు. కాలువల పూడికలు తీయిస్తాం...రైతులకు కష్టాలు లేకుండా ఆదుకుం టాం.

### ఎర్రిపప్ప కొడుకుని ఎర్రిపప్పను చేయాల్సిన బాధ్యత మీదే..

రైతులకు గోనె సంచులు ఇవ్వలేని ఎర్రిపప్ప...తన కొడుకుని ఇక్కడికి పంపించాడు. ఎర్రిపప్ప కొడుకుని దెందులూరు ప్రజలంతా ఎర్రిపప్పను చేసి ఇంటికి పంపాలని కోరుతున్నాను. మహేష్ యాదవ్ అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి...మీకు న్యాయం చేస్తాడు. మహేష్ యాదవ్‌కు పరిశ్రమలు తెచ్చే శక్తి ఉంది...మీకు అందుబాటులో ఉండే వ్యక్తి... చింతమనేని ప్రభాకర్, మహేష్ యాదవ్‌లను మీకు అందుబాటులో పెడతాను...వీళ్లను గెలిపించే బాధ్యత మీది. జన సైనికులు ఒకవైపు...ఎమ్మార్పీఎస్ మరో వైపు మనకు అండగా ఉన్నారు. జిల్లాల వారీగా మాదిగలు, మాలలకు రిజర్వేషన్ క్యాటగిరీలు పెట్టే బాధ్యత తీసుకుంటామని మేనిఫెస్టోలో పొందుపర్చాం. ప్రతి వర్గానికి న్యాయం చేసే పార్టీ టీడీపీ...ఎన్డీఏ కూటమి.. రానున్న 10 రోజులు మాకోసం పనిచేయండి...రానున్న ఐదేళ్లు రాత్రింబవళ్లు మీకోసం కష్టపడి పనిచేస్తాను.

### వంగవీటి రాధాకృష్ణకు గుర్తింపునిచ్చే బాధ్యత నాది

వంగవీటి రాధాకృష్ణ నిజాయితీగా ప్రజలకు ఏదొకటి చేయాలని తపన ఉండే నాయకుడు. తండ్రి పేరును అడ్డుపెట్టుకుని చాలా మంది పదవులు ఆశిస్తారు..కానీ నిస్వార్థంగా పార్టీకి పనిచేస్తున్న వ్యక్తి రాధాకృష్ణ. ప్రజాక్షేత్రం లో ఎక్కడికి వెళ్లమంటే అక్కడికి దూసుకెళుతున్నాడు. ప్రజలకు అండగా నిలిచేందుకు నిరంతర శ్రామికుడిలా పనిచేస్తున్నాడు. రాధాకృష్ణ సేవలు ఈ రాష్ట్రానికి అవసరం..సరైన గుర్తింపునిచ్చే బాధ్యత నాది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144